RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 142 | బుధవారం, 11 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-



## 'ప్రజావాణి' కార్యక్రమాన్ని
# కొనసాగిస్తాం

- భట్టివిక్రమార్క స్పష్టీకరణ
- ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నాయని వెల్లడి
- ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది తమ లక్ష్యమన్న భట్టివిక్రమార్క
- ప్రజల కోసమే ఉన్నామనే భావన అధికారులు కల్పించాలని సూచన

హైదరాబాద్

ప్రజావాణిపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి నమ్మకం కలిగేలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది, ప్రజల అవసరాలు తీర్చాలనేది

# కగార్ పేరుతో ఆదివాసుల హత్య

- రాజకీయ పార్టీలు ఆదివాసీల వైపా.. దోపిడీ కార్పొరేట్ పాలక వర్గాల వైపా
- ఖనిజ సంపద దోచిపెట్టేందుకే మారణహోమం
- ప్రభుత్వం చర్చలకు రావాలి
- ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్




విజయవాడ,తెలంగాణ సేన న్యూస్: ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో విజయవాడ లోని స్థానిక వెల్దండి హనుమంతరావు గ్రంధాలయంలో భారత రాజ్యాంగం – ఆదివాసీ హక్కులు అనే అంశంపై జాతీయ సెమినార్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా వేదిక కన్వీనర్ (తెలంగాణ) ప్రొ. గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర బలగాలు ఆదివాసీ ప్రజానీకాన్ని రాజ్యాంగ విరుద్ధంగా హత్య చేస్తున్నారు అన్నారు, దేశ మేధావులు ,రాజకీయ పార్టీలు ఆదివాసీల వైపా లేక దోపిడీ కార్పొరేట్ పాలక వర్గాల వైపా తేల్చుకోవలన్నారు. దేశంలో జరుగుతున్న మారణహోమం కేవలం ఆదివాసీల కాళ్ళ క్రింద ఉన్న ఖనిజ సంపద దోచిపెట్టడానికే అన్నారు. అమిత షా మోడీ ల ద్వయం కొనసాగుస్తున్న హక్కుల ఉల్లంఘన ను వ్యతిరేకిస్తూ ఢిల్లీ లో మీటింగ్ పెడుతామంటే అర్బన్ నక్సల్స్ ముద్ర వేసి మీటింగ్ కి పెర్మిషన్ ఇవ్వకుండా నిరాకరించడాన్ని ఈ వేదిక తీవ్రంగా ఖండిస్తూ త్వరలో ఢిల్లీలో మీటింగ్ నిర్వహిస్తామన్నారు. వేదిక ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ చిలుక చంద్రశేఖర్ మాట్లాడుతూ 1/70 ఆక్ట్, పెస ఆక్ట్1996, అటవీ హక్కుల చట్టం 2006,5వ షెడ్యూల్ ,6వ షెడ్యూల్ లో ఆదివాసీల కు రాజ్యాంగం కల్పించిన హక్కుల ను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తు బస్తర్ లో200ల సైనిక క్యాంపులను ఏర్పాటు చేసి దాడులను కొనసాగిస్తుందన్నారు. ఆదివాసీల కోసం పోరాడటమంటే ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని ,రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే అన్నారు. ఈ బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిది అన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే స్పష్టమైన విధానంతో చర్చలకు రావాలన్నారు.. ఈ వేదిక అన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేసి ఆడివాసీలకు అండగా రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో సి ఎల్ సి రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు, చిట్టిబాబు, విరసం నాయకులు పాణి, సామాజిక విశ్లేషకులు డాని, ఇఫ్ట్యు ప్రసాద్, హెచ్ ఆర్ ఎఫ్ జిల్లా నాయకులు రోహిత్, ఆదివాసీ విద్యార్థి నాయకులు సిడం దొర , ప్రొ. అన్వర్ ఖాన్ ,సామాజిక విశ్లేషకులు భాస్కర్ రావు, ఐ ఏ పి ఎల్ నాయకులు సురేష్ తదితరులు ప్రసంగించగా వివిధ ప్రాంతాల నుండి 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీతో సీతక్క భేటీ

న్యూఢిల్లీ, తెలంగాణ సేన న్యూస్ :పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క భేటీ అయ్యారు.తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను రాహుల్ గాంధీకి మంత్రి సీతక్క వివరించారు. వయనాడ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు మంత్రి సీతక్క.



## భావోద్వేగ క్షణం... మన తల్లి అవతరణం

### సీఎం రేవంత్ ఎమోషనల్ ట్వీట్

హైదరాబాద్

రాష్ట్ర సచివాలయంలో సోమవారం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ఎమోషనల్ ట్వీట్ చేశారు. 'భావోద్వేగ క్షణం... మన తల్లి అవతరణం' అంటూ సీఎం చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.

"భావోద్వేగ క్షణం... మన తల్లి అవతరణం. నాలుగు కోట్ల బిడ్డలం... తీర్చుకున్న రుణం. తల్లీ తెలంగాణమా... నిలువెత్తు నీ రూపం... సదా మాకు స్ఫూర్తిదాయకం" అని సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. దీనికి నిన్నటి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో తీసిన వీడియోను ఆయన జోడించారు.

# ఆ ఆరుగురు ఎవరు?

- అడగడుగునా అడ్డుపడుతున్న నల్గొండ నేతలు
- మంత్రివర్గ విస్తరణ అంశం రోజు రోజుకు పెండింగ్‌లో పడుతోంది
- డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు
- పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు
- డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు. పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు



నల్గొండ/హైదరాబాద్

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అంశం రోజు రోజుకు పెండింగ్‌లో పడుతోంది. డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు. పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు. తెలంగాణ మంత్రివర్గంలో ప్రస్తుతం సీఎంతో పాటు 11 మంది మంత్రులు ఉన్నారు. క్యాబినేట్ లోకి ఇంకా ఆరుగురిని తీసుకునే అవకాశం ఉంది. ఈ ఆరుగురి ఎంపిక విషయంలో రాష్ట్ర ముఖ్యనేతలు ఇప్పటికే పలుమార్లు ఢిల్లీ పెద్దలతో చర్చలు చేశారు. కానీ సమీకర[illegible]ంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది.



### ఇది ప్రజా పాలన కాదు..
## ప్రజా పీడిత పాలన

- చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో.. తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటే: కేటీఆర్
- రైతులను చెరబట్టారు.. పేదల ఇండ్లు కూలగొట్టారు
- రైతుబంధు ఎత్తేశారు.. రైతుభీమాకు పాతరేశారు



## ఉత్తరాదిపై చలి పంజా

- పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ
- పలుచోట్ల దట్టమైన పొగమంచు
- గరిష్ఠంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్ఠంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు

## తెలంగాణలో ఐదు రోజులపాటు రాష్ట్రపతి పర్యటన

- ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస
- రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

హైదరాబాద్

ఈ నెల 17వ తేది నుండి ఐదు రోజులపాటు తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని సీఎస్ తెలిపారు.రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని, తగు రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు.



# తెలంగాణ తల్లి గౌరవానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్యాయం

**– ప్రజా ఆత్మగౌరవానికి ముప్పు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



చౌటుప్పల్, డిసెంబర్–08, తెలంగాణ సేన న్యూస్: మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్‌లో పాత తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి, కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి, కొత్త విగ్రహాన్ని నెలకొల్పడాన్ని ఆయన తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయడానికి చేసిన ప్రయత్నంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన, "తెలంగాణ తల్లి విగ్రహం మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ పార్టీ మచ్చ పెట్టే ప్రయత్నం చేస్తోంది. మన పూర్వీకుల త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించిన తెలంగాణకు కొత్త రూపాన్ని తొలగించి, కాంగ్రెస్ తల్లి పేరుతో కొత్త ప్రతిరూపాన్ని ముద్రించడం తగదు. ఇది తెలంగాణ ప్రజల మనస్సుల్లో ఉన్న అసలైన తెలంగాణ తల్లి ఆత్మను అవమానించడమే. ఈ చర్యలను ఖండించక తప్పదు," అని వ్యాఖ్యానించారు. అలాగే, అంబేద్కర్ ఆలోచనలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని, ఇది సమాజంలో విభజనకు కారణమవుతోందని తెలిపారు. "తెలంగాణ ప్రజల గౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ అన్యాయం, ప్రజాస్వామ్య మూల సూత్రాలకు విరుద్ధం. తెలంగాణ తల్లి స్ఫూర్తి అంటే నిస్వార్థ పోరాటం, త్యాగం, సమాజం కోసం కృషి. అలాంటి మూర్తిని కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోంది," అని తీవ్రంగా విమర్శించారు. ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రజలను ఒకమాటగా చేర్చి, తెలంగాణ తల్లికి నిజమైన గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ జడ్పిటిసి సభ్యులు పెద్దిటి బుచ్చిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, దయాకరచారి , తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగం, వైద్యం, డ్రగ్స్ తదితర సమస్యల పరిష్కారంకై 16 న ఛలో అసెంబ్లీ

**– యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు**




భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ : ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ అధ్యక్షతన భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్య,వైద్యం, ఉపాధి అవకాశాలు ఎండమావి లా మారాయని అన్నారు. పదేండ్ల అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నిర్బందం కొనసాగించింది. ఫలితంగా ఆ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచేప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యం ప్రజలకు దూరం అయిందని, ప్రైవేట్ వైద్యం భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ ల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ వైద్యానికి వెళ్తే ప్రజలను పీల్చి పిప్పి చేస్తూ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో అన్నిరకాల మందులు,టెస్టులు అందుబాటులో ఉంచాలని, ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్స్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదని సంవత్సరం కాలంలో కేవలం 30వేల పోస్టులను మాత్రమే భర్తీ చేశారని అన్నారు. ఇంకా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటి అన్నిటికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని, దీనిపై అసెంబ్లీ లో చర్చ జరిపి ఉద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేసి భారీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సం,, రానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిన హామీ నీటిబుడగలా మారిందని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని, 90 శాతం మంది యువత వీటి మూలంగా జీవితాలను కోల్పోతున్నారని, డ్రగ్స్, గంజాయి, మద్యం అమ్మకాలలో దేశంలో తెలంగాణ మూడో స్థానంలో ఉన్నదని అన్నారు. హింసకు ప్రధాన మత్తు పదార్థాలేనని అన్నారు..ఈ మూడు సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చేయాలని లేకుంటే ఈ నెల 16న పి.వై.ఎల్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేపడుతామని హెచ్చరించారు. ఈ ముట్టడి లో యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ జిల్లా నాయకులు పగడాల శివ, చిరబోయిన బాలక్రిష్ణ, చకిలం వెంకటేష్, ఆకుల కృష్ణ, మోహన్ రెడ్డి, నవీన్, కిషోర్, బుచ్చయ్య, బాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తల్లి వద్దు... తెలంగాణ తల్లి ముద్దు... మాజీ ఎంపీపీ తోకల వెంకన్న



చండూరు, డిసెంబర్ 8, తెలంగాణ సేన న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు పేరుతో చేపడుతున్న తెలంగాణ తల్లి విగ్రహ మార్పు చాలా విచారకరమని మాజీ ఎంపీపీ తోకల వెంకన్న అన్నారు. మంగళవారం చండూర్ మున్సిపాలిటీ కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో తెలంగాణ తల్లీ విగ్రహ మార్పు కి నిరసనగా మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి ముద్దు అనే నినాదంతో బిఆర్ఎస్ చండూరు మండల మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తా లోని పాత తెలంగాణ తల్లీ విగ్రహనికి పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్గొని వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర లో ఇది ఒక్క దుర్మాగపూ చెర్య ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు విగ్రహలు మార్చడం పైన పెట్టిన శ్రద్ధ అభివృద్ధి ప్రజా సమస్యలపై, ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, తెలంగాణ తల్లిని కిరీటం, మరియు చేతిలో బతుకమ్మ లేకుండా చేసి, తెలంగాణలో ఎంతో సాంప్రదాయంగా ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ ఆనవాలనే లేకుండా చేసి మహిళల ఆగౌరవ పరచడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్పుడు ప్రతిష్టించిన విగ్రహం ఉత్త చేతులు చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ అస్తం పార్టీ గుర్తు చూపిస్తూ వచ్చేలా పెట్టి కొని సంబురపడుతున్నారు, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర విడి రైతులకి పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ, రైతుబందు, కల్యాణ లక్ష్మి తులం బంగారం, మరియు ఆరు గ్యారంటీలను అమలు చేయాలనీ డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో చండూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్ , మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న , ఉపాధ్యక్షులు కురపాటి సుదర్శన్ , మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు సతీష్ , మాజీ మండల అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, జిల్లా నాయకులు శిరంశెట్టి శ్రీధర్ బాబు, తెలుకుంట్ల జానయ్య , తెలుకుంట్ల చంద్రశేఖర్, గండూరి నగేష్, ఇరిగి రామన్న , భూతరాజు వెంకన్న , మహిళ మండల నాయకురాలు పెండ్యాల గీత, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రైతన్నల ఉసురు పోసుకోవద్దు... మాజీ ఎంపీపీ తోకల వెంకన్న



చండూరు, డిసెంబర్ 8, తెలంగాణ న్యూస్: ఎద్దేడ్చిన యవసం.. రైతు ఏడ్చిన రాజ్యం ముందల బడదు అన్న సత్యాన్ని విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల ఉసురు పోసుకోవద్దని బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం చండూరులోని సన్న వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ ప్రతినిధి బృందం సందర్శించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తమ అసమర్థ పరిపాలన వల్ల పండగ లాంటి వ్యవసాయం దండగ మారి రైతన్నలు విలవిలలాడుతున్నారని, సన్న వడ్లకు 500 బోనస్ పేరుతో మాయ మాటలు చెప్పి పండించిన రైతులకు ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకుండా కల్లాల వద్దనే ఉంచడంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తామని అబద్ధపు మాటలు చెప్పి నేటికీ 300 రోజులు గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను నిట్ట నిలువునా ముంచే ప్రయత్నం చేస్తున్నదని వారు ఎద్దేవా చేశారు. రోజుకో మోసపూరిత ప్రకటన చేస్తూ రైతు రుణమాఫీలో మోసం, రైతుబంధు ఇవ్వకపోవడం, తుదకు పండించిన పంటను కూడా కొనుగోలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అబద్ధపు మాటలతో పరిపాలన చేస్తున్న ఈ ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని వారు తెలియజేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు తన వట్టి మాటలు కట్టిపెట్టి ప్రజల కోసం ప్రజల అవసరాలు తీర్చే విధంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని వారు హితవు పలికారు. ఇప్పటికే కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు పూర్తిగా నష్టపోయి అన్నదాతలు అతలాకుతలు అవుతుంటే వచ్చిన కొద్దిపాటి పంటను కూడా కొనుగోలు చేయకుండా ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని , ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తడిసిన ధాన్యంతో సహా పూర్తిగా కొనుగోలు చేసే అన్నదాతలను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్ అన్యపర్తి శేఖర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, నాయకులు గోపిడి వెంకటరెడ్డి, పిట్టా వెంకటరమణారెడ్డి, కావలి ప్రసాద్, చిరు వెల్లి నరేష్, స్వామి, హరినాధరావు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టి అధ్వర్యంలో తెలంగాణ తల్లి కీ పాలాభిషేకం



కొత్తగూడ తెలంగాణ సేన: భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అధ్యక్షతన మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్బంగా మండల అధ్యక్షులు కొమ్మెనబోయిన వేణు మాట్లాడుతూ తెలంగాణ తల్లీ చేతిలోఉన్న బతుకమ్మ ను,కిరీటాన్ని,కాళ్ల కడియలను ఆబరనాలను తీసివేసి తెలంగాణ తల్లినీ అవమానపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా కాలగర్భంలో కలిసిపోతాడని, ఆయన చేసే వెకిలి చేష్టలు కరెక్ట్ కాదని హెచ్చరించారు. తెలంగాణ బతుకమ్మ ప్రపంచం లో ఎక్కడా లేని విధంగా పువ్వులను పూజిస్తూ బతుకమ్మ రూపంలో బతుకునిచ్చే తల్లిగా కొలిచే బతుకమ్మ రూపాన్ని తీసివేయడం హేయమైన చర్య గా భావిస్తున్నాము. భారత మాతకు, తెలుగు తల్లికి కిరీటం ఉన్నప్పుడు భారత మాతబిడ్డ అయిన తెలంగాణ తల్లి కీ కిరీటం ఎందుకు ఉండ కూడదు అని అడుగుతున్నాము. ఇప్పటికీ అయినా రేవంత్ రెడ్డి అనాలోచిత పనులు పక్కకు పెట్టీ మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీల మీద దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్య్రమానికి కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, మాజీ సర్పంచులు బాణోత్ సుగుణ కిషన్నాయక్, పుల్సం నారాయణ,అజ్మీరా రజిత రమేష్ నాయక్, మాజీ ఎంపిటిసి లు మోకాళ్ల సంతోష రాణి వెంకటేష్, ననుబోతుల స్వప్న లింగన్న యాదవ్, గ్రామ పార్టి అధ్యక్షులు అల్లెంగుల బాలకోమురు, బొల్లు రవి, పిడబోయిన వీరస్వామి, మండల నాయకులు వాసం వెంకన్న,జిమ్మిడి వెంకటేశ్వర్లు, అజ్మీరా రాజన్న, గుగ్లోత్ సురేశ్ నాయక్, పెండ్లి సదయ్య, లెంకల పెల్లి శ్రీనివాస్, కాసాని అయిలయ్య, మాలోతు రంగన్న నాయక్, ,కార్యకర్తలు, తది తరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



గంగారం తెలంగాణ సేన మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆంక్షలు విరుద్ధంగా ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు 2007 లో తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ కెసిఆర్ ఈ రాష్ట్ర మేధావులతో అందరితో చర్చించి రూపకల్పన చేసినటువంటి తల్లి తెలంగాణ తల్లి ఆ విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం తో కూడిన తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసి దీనినే తెలంగాణ తల్లి అని అనాలని లేదంటే ప్రజలను జైలుకు పంపిస్తానని తుగ్లక్ మాటలు మాట్లాడుతున్నాడు ఇలాంటి వ్యక్తి వల్ల ఈ రాష్ట్రానికి కాదు చివరికి కాంగ్రెస్ పార్టీకి కూడా నష్టం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా గురవుతున్నారని రేవంత్ రెడ్డి తన పద్ధతులు మార్చుకోకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని వారు హెచ్చరించారు. ఎన్నికల హామీలలో మీరు చెప్పినటువంటి హామీలు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పేదలకు ఇస్తానని చెప్పిన ఇల్లు,మహిళలకు గృహలక్ష్మి కింద ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు, మరియు స్కూటీలు, రైతు భరోసా,పెన్షన్లు డబుల్,చేస్తాం అని చెప్పిన వాగ్దానాలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటూ నీవు చెప్పనటువంటి ఎన్నికల హామీలలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తానని, గాని మూసి ప్రక్షాళన చేస్తానని గాని,పేదల ఇల్లు కూలుస్తానని గాని, ఏ ఎన్నికల సభలోనైనా చెప్పారా హామీలకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి అని నిలదీశారు ఈ కార్యక్రమంలో గోగ్గల లక్షయ్య, దుర్గం నారాయణ, ఇర్ప బుచ్చయ్య, ఇర్ప రఘుపతి, గుంట నరసయ్య, జాజ్జరి నరసిగరావు,జనగాం వెంకన్న జనగాం వీరస్వామి మరియు సోషల్ మీడియా కోఆర్డినేటరుజనగాం రవి తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రజా సమస్యలు పరిష్కరించేలా కృషి ..ఎమ్మెల్యే శ్రీ గణేష్..



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 10 : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యముగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. సోమవారం కంటోన్మెంట్ పి కెట్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్ సభ్యులు కలిసి తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ...వినతి పత్రం అందించారు . జీవో నెం. 60 ప్రకారం ఆర్‌పి లకు వేతనాలు చెల్లించాలి, పెరుగుతన్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి, రెగ్యులర్ గా వేతనాలు వారి ఖాతాల్లో వేయాలి, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌పిలకు ఒకే రకమైన డ్రెస్ కోడ్ ఇవ్వాలి, ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలి ఎమ్మెల్యేకు వివరించారు. ఆర్‌పిలకు పది లక్షల సాధారణ బీమా సౌకర్యం హెల్త్ కార్డులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ.. వినతి పత్రంలో పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ విషయాన్ని సంబంధిత అధికారులు, మంత్రి దృష్టికి , సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేదిశగా చూస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో భాగ్యరెడ్డి, మంజులతో పాటు పలువురు ఆర్‌పీలు పాల్గొన్నారు.

# తెలుగు తల్లికి పాలాభిషేకం టీఆర్ఎస్ కార్యకర్తలు



భువనగిరి/నారాయణ పురం, తెలంగాణ సేన న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 2014 వరకు చేసిన ఉద్యమంలో అప్పుడున్న మేధావి వర్గం 2007లో తెలంగాణ తల్లి ఉంటే బాగుంటదని అన్ని వర్గాలు ఆలోచించి ఆరోజు తెలంగాణ తల్లిని ఒక చేతిలో బతుకమ్మను మరో చేతిలో మొక్కజొన్న కంకులతో కిరీటం మరియు అన్ని రకాలుగా భరతమాత ఎలాగైతే భారత దేశ ప్రజలు కొలుస్తారో తెలంగాణ తల్లిని కూడా తెలంగాణ ప్రజలు తమ తల్లిగా భావించి కొలవాలని, ఆ రోజు ఏర్పాటు చేస్తే 2014 నుండి ఇప్పటివరకు తెలంగాణ తల్లిని 23 వరకు తెలంగాణ ప్రజలు అందరు కొలుస్తున్నారు. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మారుస్తూ నిన్నటి రోజున తల్లి రాష్ట్ర సచివాలయంలో కాంగ్రెస్ తల్లిని ప్రదర్శించడం తెలంగాణకు ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు తిరస్కరిస్తరా, అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలను సారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తెలంగాణ విగ్రహాలకు పాలాభిషేకం చేసి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి చేసిన తప్పులను క్షమించమని తెలంగాణ తల్లిని వేడుకోవడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన %దీ=వా% పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నర్రి నర్సింహ్మా, ఉప అధ్యక్షులు నలపరాజు నర్సింహ్మా, మాజీ సర్పంచ్ కట్టేల బిక్షపతి, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్, గుజ్జ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ వీరమాళ్ళ లింగయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల జంగయ్య గౌడ్, శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి మాజీ ఆలయ చైర్మన్ వెనుముల జగన్ రెడ్డి, శ్రీశ్రీశ్రీ ప్రాచీన నాగేంద్ర శివాలయ మాజీ చైర్మన్ వర్దం నాగార్జున, ఊడుగు పెంటయ్య, కొలన్ ప్రతాప్, కట్టేల సత్తయ్య, ఈసం సుబయ్య, చిలకరాజు బుగ్గయ్యా, కట్టేల శివయ్య, పగిల్ల సురేష్, చిలక రాజు శ్రీన, సికిలమెట్ల గణేష్, సికిలమెట్ల వెంకటేష్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరలు పాల్గొన్నారు.

# జన్మదినం పురస్కరించుకొని వయోవృద్ధులకు అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్, తెలంగాణ సేన న్యూస్ :డిసెంబర్ 10 భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండల పరిధిలోని పెద్ద కొండూరు గ్రామం నందు శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమంలోని వయోవృద్ధులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని చినుకని మాధవి–మల్లేష్ యాదవ్ దంపతులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పుట్టినరోజులను విచ్చలవిడి ఖర్చులో కాకుండా ఎంతోమంది అభాగ్యులు తిండి లేక ఇబ్బంది పడుతున్నారని, పుట్టినరోజులు పెళ్లి రోజులను ఈ విధంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్, చినుకని యువరాజు మాజీ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ దుర్క కృష్ణ, మండల ఉపాధ్యక్షులు యేష బోయిన కృష్ణ, బూత్ అధ్యక్షులు మోర నాగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరిగూడ లోని ముత్యాలమ్మ ఆలయంలో రెండో రోజు ఘనంగా ప్రత్యేక పూజలు

**– అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్..**



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 10: సికింద్రాబాద్ కుమ్మరిగూడ లోని శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేడుకలు రెండో రోజు ఘనంగా జరిగాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో రెండో రోజు అమ్మవారి పంచలోహ విగ్రహానికి 81 కళశాలతో 81 ద్రవ్యాలతో జరిపిన మహాస్నపనం, నవ ఛండీ హెూమం లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ..... అమ్మవారి విగ్ర ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 11వ తేదీ ఉదయం 8 గంటలకు ముత్యాలమ్మ వారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ , జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ కమిషనర్ పాల్గొంటారని ఎమ్మెల్యే చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం అందిస్తున్న దేవాదాయ శాఖను పోలీస్ శాఖను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి కి పాలాభిషేకం చేసిన బీఆరఎస్ నాయకులు



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : డిసెంబర్ 10. ఈరోజు ఏటూరునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహంకు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లఖాజా పాషా గారి అధ్యక్షతన పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, నూతి కృష్ణమూర్తి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆంక్షలు విరుద్ధంగా ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు 2007 లో తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ కెసిఆర్ ఈ రాష్ట్ర మేధావులతో అందరితో చర్చించి రూపకల్పన చేసినటువంట తల్లి తెలంగాణ తల్లి ఆ విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం తో కూడిన తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసి దీనినే తెలంగాణ తల్లి అని అనాలని లేదంటే ప్రజలను జైలుకు పంపిస్తానని తుగ్లక్ మాటలు మాట్లాడుతున్నాడు ఇలాంటి వ్యక్తి వల్ల ఈ రాష్ట్రానికి కాదు చివరికి కాంగ్రెస్ పార్టీకి కూడా నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా గురవుతున్నారని రేవంత్ రెడ్డి తన పద్ధతులు మార్చుకోకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని వారు హెచ్చరించారు. ఎన్నికల హామీలలో మీరు చెప్పినటువంటి హామీలు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పేదలకు ఇస్తానని చెప్పిన ఇల్లు,మహిళలకు గృహలక్ష్మి కింద ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు, మరియు స్కూటీలు, రైతు భరోసా,పెన్షన్లు డబుల్,చేస్తాం అని చెప్పిన వాగ్దానాలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటూ నీవు చెప్పనటువంటి ఎన్నికల హామీలలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తానని, గాని మూసి ప్రక్షాళన చేస్తానని గాని,పేదల ఇల్లు కూలుస్తానని గాని, ఏ ఎన్నికల సభలోనైనా చెప్పారా హామీలకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి అని నిలదీశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సప్పిడి రామ్ నరసయ్య, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నరసయ్య,కాళ్ల రామకృష్ణ,ఖలీల్ ,ఈసం స్వరూప, లొట్టా పెట్టెల రాజేష్, కాత యాదగిరి,వావిలాల రాంబాబు, వావిలాల ముత్తయ్య, బట్టు రమేష్,చిప్ప నాగరాజు,మందపల్లి చంద్రం,వావిలాల కిషోర్, దడిగల లక్ష్మణ్ ,నార ప్రశాంత్, మాదరి రాంబాబు,పాలకుర్తి విజయ్,తాళ్ల పెల్లి మోహన్, మెరుగు రఘు, గడ్డం ప్రసాద్, తాళ్ల పెల్లి కుమార్, ఎండి షఫీ, జాడి హరిబాబు, మామిడి కొమరయ్య, సైరాని బాబా, నరేష్,జూపాక నవీన్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి.

**- జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యేపల్లా వెంకట్ రెడ్డి పిలుపు.**



చందూరు, తెలంగాణ సేన డిసెంబర్ 10: డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ100 వసంతాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యేపల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చందూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో జరిగిన మునుగోడు నియోజకవర్గస్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశం స్వాతంత్రం కొరకు జరిగిన పోరాటంలో అనేకమంది ఉరికంబాలు ఎక్కి త్యాగాలు చేసిన ఘన చరిత్ర సిపిఐ పొందిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఫ్యూడల్ విముక్తి కొరకు పాలనను అంతమొందించి ఆడిత పీడిత నిలబడి అనేక పోరాటాలు చేసి విజయం సాధించిన ఉజ్వల చరిత్ర సిపిఐ పార్టీకి దక్కిందన్నారు. అలాంటి భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నల్లగొండ పట్టణంలో ఈ నెల 30వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని, దున్నే వాడికి భూమి కావాలని భూ పోరాటాలు నిర్వహించిందని, అదేవిధంగా పేద ప్రజలకు భూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆయన అన్నారు. వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టవలసిన తక్షణ కర్తవ్యం ఉందని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనిఅన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులనుయుద్ధ పాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ ఎల్ బి సి, డిండి, కిష్టరాంపల్లి, శివన్న గూడెం ప్రాజెక్టులను పూర్తి చేసి దేవరకొండ,మునుగోడు నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గురుజ రామ చంద్రం, ఆర్అంజా చారి, బొల్లురి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యదర్శులు నలపరాజు సతీష్ కుమార్, చాపల శ్రీను, ఈదుల భిక్షం రెడ్డి, సుదనబోయిన రమేష్, రమేష్,పల్లె యాదయ్య,బొడ్డువెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లాలో పెద్దపులి సంచారం




ములుగు: జిల్లాలో పెద్దపులి సంచారంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో పెద్దపులి సచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. పాదముద్రలు సేకరించి ప్రజలను అప్రమత్తం చేశారు. తొలుత వెంకటాపురం మండలం, బోదాపురం, ఆలుబాక శివార్లలో రైతులు పెద్దపులి ఆనవాళు గుర్తించారు. తర్వాత గోదావరి దాటి ఇవతలి వైపు మంగపేట మండలంలోకి ప్రవేశించినట్టు సమాచారం. దీంతో గ్రామాల్లో మినీ మైకుల ద్వారా అధికారులు దండోరా వేయించారు. మంగపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరిలో చేపలవేటకు, పశువుల మేతకు అడవుల్లోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కాగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అలుబాక బోధాపురం సమీపంలో పెద్దపులి కలకలం సృష్టించింది. మిర్చి తోటలకు వెళ్లే దారిలోని గోదావరి పాయలో కొందరు స్థానికులు పెద్దపులి అడుగులను గుర్తించారు. భయపడిపోయి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు అలుబాక బోధాపురం శివారులోని అడుగులను పరిశీలించారు. అవి పెద్దపులి అడుగులేనని ఫారెస్ట్ అధికారులు నిర్ధారించారు. గోదావరి తీర ప్రాంతంలో కొంతమంది రైతులు పుచ్చతోటలు సాగు చేస్తున్నారు. సోమవారం రాత్రి తోటల వద్ద పడుకున్న సమయంలో పెద్ద పులి అరుపులు వినిపించినట్లు స్థానిక రైతులు చెబుతున్నారు. పెద్దపులి జాడ దొరికే వరకు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఎలాంటి ఆనవాళ్లు కనిపించిన వెంటనే సమాచారం అందించాలని అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున కుమురంభీం జిల్లా సిర్పూర్(టి) మండలంలోని హుడ్కిలి గ్రామంలో రైతు దంద్రే రావూజీ ఇంటి వద్ద కట్టేసిన దూడపై పులి దాడి చేసింది. అటవీ అధికారులు అక్కడి పాదముద్రలను పులివేనని నిర్ధారించారు. అదే పులిని మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో వేంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద, సాయంత్రం తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు మాకిడి రైల్వే క్యాబిన్ సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా స్థానికులు గుర్తించారు. అలాగే... ములుగు జిల్లాలో వెంకటాపురం మండలం బోదాపురం, ఆలుబాక సమీపంలోని గోదావరి లంకలోనూ మంగళవారం పులి సంచరించింది. బోదాపురం రైతు కొర్స నర్సింహారావు లంకభూమిలో పుచ్చ పంట సాగు చేస్తున్నారు. సోమవారం రాత్రి పంటకు రక్షణగా వెళ్లి అక్కడ వేసుకున్న పాకలో నిద్రించారు. అర్ధరాత్రి పులి గాండ్రింపులు వినిపించాయి. మంగళవారం ఉదయం అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పాదముద్రల ఆనవాళ్లను గుర్తించారు. వెంకటాపురం మండలం అలుబాక శివారు అటవీ ప్రాంతంలో కనిపించిన పెద్దపులి అడుగులను బట్టి.. అది ఎటువైపు వెళ్లి ఉంటుందోనని అటవీ శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. పెద్దపులి ఆచూకీని కనుగొనే ప్రయత్నాలు మొదలు పెట్టారు. జనావాసాల్లోకి పులి ప్రవేశిస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీంతో పులి ఆచూకీకి కనిపెట్టేందుకు శ్రమిస్తున్నారు. గతంలో కూడా ములుగు జిల్లాలోని ములుగు, తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం మండలాల్లో పెద్దపులి సంచరించిన ఆనవాళ్లు ఉన్నాయి. ఇలా పెద్దపులి సంచారం తరచూ కలకలం రేపుతుండగా.. ఇప్పుడు మరోసారి అదే భయం జనాలకు పట్టుకుంది. చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా.. అధికారులు పశువుల కాపరులతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పులి అడుగు జాడలతో పాటు ఇతర ఏ సమాచారం ఉన్నా.. వెంటనే తమకు చేరవేయాల్సిందిగా స్థానికులకు సూచించారు.

# తినే మాంసంలో.. యాంటీబయాటిక్స్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10: మందులకు లొంగని సూక్ష్మజీవులు, వైరస్‌లు మనుషులను వేధించుకుని తింటున్నాయి. యాంటీబయాటిక్స్ విషయంలోనూ రాటుదేలి.. మొండికేస్తున్నాయి. దీన్నే యాంటీ మైక్రోబయాల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) అంటారు. ఈ మధ్యకాలంలో ఏఎంఆర్‌పై చర్చలు తీవ్రంగా జరుగుతున్నాయి. అతిగా యాంటీబయాటిక్స్ తీసుకునేవారిలో ఈ పరిస్థితి ఉంటుంది. దీంతో.. కేంద్ర ప్రభుత్వం వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ విక్రయించకూడదని ఫార్మసిస్టులకు ఆదేశాలిచ్చింది. అయితే.. తినే మాంసంలోనూ యాంటీబయాటిక్స్ అవశేషాలు ఉంటున్నాయని, ఈ పరిణామం మానవుల్లో రుగ్మతలకు కారణమవుతాయని తాజా అధ్యయనం హెచ్చరించింది. 190 దేశాల్లో 2020 సంవత్సరంలో ఈ పరిశోధన చేయగా.. మాంసంలో యాంటీబయాటిక్స్ ఆనవాళ్లున్న జాబితాలో భారత్ 30వ స్థానంలో ఉంది. అంటే.. సగటున ప్రతి కిలో మాంసంలో 114 మిల్లీగ్రాముల మేర యాంటీబయాటిక్స్ ఆనవాళ్లున్నాయి.

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత


## – జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు



నల్లగొండ, డిసెంబర్ 11, తెలంగాణ న్యూస్: మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు అన్నారు. మంగళవారం మానవహక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సదన్ ఆధ్వర్యంలో నల్లగొండలో ర్యాలీ నిర్వహించినారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుకు భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో మసలుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దిలీప్ రావు, కవిత, శిరీష, సౌందర్య, దుర్గాప్రసాద్, బార అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సిరిగిరి వెంకటరెడ్డి, గిరి లింగయ్య గౌడ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహంతో రాజకీయం చేయడం సిగ్గుచేటు: మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్..

**- అన్నా నగర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు గజ్జల నాగేష్**




కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 10: తెలంగాణ తల్లి విగ్రహంతో రాజకీయం చేయడం సిగ్గుచేటు అని , సీఎం రేవంత్ రెడ్డి దు దుశ్చర్యలను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని రాష్ట్ర బేవరేజెస్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్ అన్నారు. ఆత్మ గౌరవాన్ని చాటే లా ఉన్న తెలంగాణ విగ్రహాన్ని మార్పుకు నిరసనగా. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపువేరకు... మంగళవారం అన్నా నగర్ చౌరస్తాలో స్థానిక బోర్డు మాజీ సభ్యురాలు అనిత ప్రభాకర్, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్ హాజరై తెలంగాణ తల్లి విగ్రహానికి పంచ అమృత అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీఆర్ఎస్ అధినేత ,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా... తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలు కొలుసుకున్న తెలంగాణ తల్లినే.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలుసుకున్నామని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను వేరు చేసి ఆడపడుచులను అవమానించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగిలి రాజు, రావుల సతీష్, సాయి కిరణ్, సతీష్, దేవులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ



సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మరియు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సూచన మేరకు కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ తెలంగాణ తల్లి చిత్రపటానికి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. సీతఫలమండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నాయకులు, కార్యకర్తలతో కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చారు అనంతరం పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం రోజున తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠాపన వ్యతిరేకిస్తూ నిరసనగా తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సాదాసీదాగా రూపంలోకి మార్చడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు ఎవరి రూపాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ తల్లి నమూనాను రూపుదిద్దారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు,పాత తెలంగాణ తల్లి రూపం దైవ స్వరూపిణి లా ఉందని రేవంత్ రెడ్డి ప్రతిష్టించిన తెలంగాణ తల్లి నమూనాలో తెలంగాణ సంస్కృతి అయిన బతుకమ్మ లేకపోవడం బాధాకరం అన్నారు,ముఖ్యమంత్రికి నచ్చినట్టుగా నమూనా చేయడంపై మండిపడ్డారు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధంకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు, నిన్న ఆశా వర్కర్లు శాంతియుతంగా వారి నిరసన తెలుపుతూంటే ప్ ఇష్టానుసారంగా ఆడవాళ్ళ అని చూడకుండా ఎక్కడపడితే అక్కడ చేతులు వేసి రౌడీలా వ్యవహరించిన పోలీసుల తీరును మేము తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే ఆడవాళ్లపై చేతులు వేసిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి గారిని కోరారు.ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు జనం వైపు నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం అని తెలిపారు.మా నాయకులపై,కార్యకర్తలపై కేసులు నమోదు చేసి విచారణ పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తుంది అన్నారు మాకు కేసులు కొత్త కాదు జైళ్ళు కొత్త కాదు అని అన్నారు మా నాయకుడు కేసీఆర్ గారి బాటలో నాడు తెలంగాణ ఉద్యమాల్లో ఎలా పాల్గొన్నమో నేడు ప్రజలకు అండగా ప్రజా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు శైలెందర్,జాకీర్,కరీం లాలా, శరణ్,లూకేష్,సద్దాం,మహిళ నాయకులు లక్ష్మి,విజయ,జ్యోతి,లలిత,సరోజినీ, ప్రవళిక, జాన్సి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు హేయమైన చర్య౦ అర్జున్ గౌడ్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ గజ్వేల్ పట్టణ కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ములుగు మండల తాజా మాజీ జెడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి కొమ్ము నవీన్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలన పక్కనపెట్టి, బిఆర్ఎస్ పార్టీ మీద కక్ష తీర్చుకునే విధంగా అన్ని మార్పులు చేస్తూ, తెలంగాణ తల్లి రూపం మార్పు చేయడం బాధాకరం అని అన్నారు.

# ఇక ఇంటి నుంచి పౌరసేవలు

-మొదటిపేజీ తరువాయి

ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు.ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది.ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.

# ఆ ఆరుగురి ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

వాస్తవానికి ఉన్న ఆరు బెర్తుల కోసం ఉమ్మడి జిల్లాల వారీగా ప్రాతినిధ్యం లేని జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని క్యాబినేట్ కూర్పు చేయాలని భావించారు.ప్రధానంగా మంత్రివర్గ విస్తరణకు బ్రేక్ పడడానికి ఒకే ఒక అంశం అడ్డంకిగా మారిందంటూ కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ పెద్దలు కొందరికి కమిట్‌మెంట్ ఇచ్చారు. అందులో భాగంగా ఉమ్మడి నల్లగొండకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బాధ్యతలు ఇవ్వడంతో పాటు గెలిపించుకొని వస్తే.. మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తామనే హామీ ఇచ్చినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఈ హామీని నిలబెట్టుకోవాలని రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్నారు. కానీ ఈ హామీ నెరవేర్చాలంటే కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.ఉమ్మడి నల్లగొండ నుంచి ఇప్పటికే ఇద్దరు సీనియర్ నేతలు మంత్రివర్గంలో ఉన్నారు. జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్నారు. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారు కావడం.. మళ్లీ రాజగోపాల్ రెడ్డికి ఇస్తే సామాజిక సమతూకం దెబ్బతినే ప్రమాదం ఉందని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ముగ్గురు రెడ్లు కావడం అందులోనూ కోమటిరెడ్డి ఫ్యామిలీ నుంచి ఇద్దరికి ఇచ్చినట్లవుతోంది.దీని వల్ల పొలిటికల్‌గా విమర్శలు ఎదుర్కొవాల్సి వస్తుందనే ఆలోచనలో పార్టీ పెద్దలు ఉన్నారట. అంతేకాదు అదే జిల్లా నుంచి ఇతర సామాజికవర్గాలైన బీర్ల ఐలయ్య, బాలు నాయక్ పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ కూర్పును ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంలో క్లారిటీ రావడం లేదట. మరోవైపు రాజగోపాల్ రెడ్డి నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. హామీ ఇచ్చినప్పుడు ఈ సమీకరణాలు తెల్వదా అని ప్రశ్నిస్తున్నట్లు టాక్. దీంతో పార్టీ పెద్దలు డైలమాలో పడుతున్నారు. ఈ ఒక్క రీజన్ వల్లే మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతున్నట్లు పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి వాళ్లలో ఆశలు చిగురిస్తుంటాయ్. ఆయన హస్తినా నుంచి వచ్చాక గుడ్ న్యూస్ ఏం లేదని తెలిసి.. సల్లబడిపోతారు. ఇట్ల పది సార్లు ఎదురుచూసి..ఎప్పుడైతే అప్పుడే అని అనుకుంటున్నారు. జరిగితే మాత్రం బెర్త్ దక్కేలా ప్రయత్నాలు చేసుకుంటున్నారట. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నా..ఎమ్మెల్యేలు తమ ప్రయత్నాలు మాత్రం ఆపడం లేదన్న చర్చ జరుగుతోంది. అనుకూలంగా ఉన్న వర్గాల ద్వారా ఢిల్లీ పెద్దలతో రాయబారం నడుపుతున్నారట. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డితో టచ్ లో ఉంటూనే మరోవైపు ఢిల్లీ పెద్దలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రివర్గంలో ఈ సారి ఎలాగైనా తమ పేరు ఉండాల్సిందేనని కొందరు సీనియర్లు పట్టుదలతో ఉన్నారట. మొత్తానికి నల్లగొండ పాలిటిక్స్ కారణంగా మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తోంది. ఈ విషయంలో పార్టీ పెద్దలు ఎలా డీల్ చేస్తారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని బుజ్జగిస్తారా.. లేదా క్యాబినేట్‌టోకి తీసుకుంటారా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. మంత్రివర్గ విస్తరణకు ఎప్పుడు ముహూర్తం తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడక తప్పదు

# అవినీతిపై పోరులో వరంగల్ యువకుడు

**వరంగల్ :** సమాజంలో అవినీతిని రూపుమాపేందుకు వరంగల్ కు చెందిన ఓ యువకుడు దాదాపు పది సంవత్సరాల నుంచి ఒంటరి పోరు చేస్తున్నాడు. 'జ్వాలా' అవినీతి నిరోధక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, దాని ఆధ్వర్యంలో లంచాలను నిర్మూలించాలనే ఉద్దేశంతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని కావాలన్నా ఇప్పుడు లంచాలతోనే ఎక్కువ పని! కొందరు ఆఫీసర్లు సంతకం పెట్టాలన్నా.. మన ఫైల్ ముందుకు కదలాలన్నా చేతులు తడపక తప్పని పరిస్థితి. ఇటీవల అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడుతున్న అధికారుల ఉదంతాలే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తుండగా.. సమాజంలో అవినీతిని రూపుమాపేందుకు వరంగల్ కు చెందిన ఓ యువకుడు దాదాపు పది సంవత్సరాల నుంచి ఒంటరి పోరు చేస్తున్నాడు.'జ్వాలా' అవినీతి నిరోధక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, దాని ఆధ్వర్యంలో లంచాలను నిర్మూలించాలనే ఉద్దేశంతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. లోక్ సత్తా ఉద్యమ సంస్థతో కలిసి ఏటా అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు నిజాయితీగా విధులు నిర్వర్తించే అధికారులను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాడు. ఒక్కో సంవత్సరం ఒక్కో విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవినీతి నిర్మూలనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాడు.వరంగల్ జిల్లా ఆరెపల్లి గ్రామానికి చెందిన సుంకరి ప్రశాంత్.. పీజీ వరకు చదివాడు. వ్యక్తిగతం సమాజ సేవ పట్ల ఆసక్తి కలిగిన ఆయన.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, లంచగొండితనాన్ని కొన్ని సందర్భాల్లో స్వయంగా ఎదుర్కొన్నాడు. ఆ తరువాత అవినీతిపై పోరు నడిపించడానికి నిర్ణయించుకుని, 'జ్వాలా' పేరున అవినీతి వ్యతిరేక స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు. తన స్నేహితులు, సన్నిహితులతో కలిసి ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న నిర్వహించే అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని వినూత్న రీతిలో నిర్వహిస్తున్నాడు. ముందుగా హనుమకొండ వేయి స్తంభాల గుడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఎన్సీసీ క్యాడెట్ల సహాయంతో ర్యాలీ నిర్వహించడంతో పాటు అవినీతికి వ్యతిరేకంగా ప్లకార్డులు కూడా ప్రదర్శిస్తుంటాడు.అవినీతిపై యుద్ధం చేస్తున్న సుంకరి ప్రశాంత్.. ఇదివరకు అవినీతికి పాల్పడిన అధికారులను పట్టించిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాగా అవినీతికి పాల్పడుతున్న అధికారుల్లో పరివర్తన రావడంతో పాటు లంచగొండి తనాన్ని నిర్మూలించేందుకు జనాల్లో అవగాహన తీసుకొచ్చేందుకు ప్రశాంత్ ఏటా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. మూడేళ్ల కిందట అవినీతికి పాల్పడుతున్న



అధికారుల వేషం వేయించి గాడిదలతో ఊరేగింపు నిర్వహించాడు. ఆ తరువాత లంచం తీసుకోకుండా, ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న అధికారులను వరంగల్ కు రప్పించి, వారిని గుర్రాలపై ఊరేగించి సన్మానించాడు. ఎన్పీడీసీఎల్ లో ఏడీఈ గా పని చేస్తున్న పొడేటి అశోక్ తాను లంచం తీసుకోకుండా సేవలందిస్తుండటం, తన ఆఫీస్ లో కూడా లంచం ఇవ్వొద్దు అంటూ బోర్డులు ఏర్పాటు చేసుకుని మరీ విధులు నిర్వర్తిస్తుండటంతో ఆయనను పిలిపించి సన్మాన కార్యక్రమాలు నిర్వహించాడు. అంతేగాకుండా గతంలో సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో ఏఆర్ఐగా పని చేసిన సీహెచ్.నరసయ్య కూడా పైసా లంచం తీసుకోకుండా పనులు చేస్తుండటంతో విషయం తెలుసుకున్న ప్రశాంత్.. ఆయనను కూడా సన్మానించాడు.ఏటా మాదిరిగానే ఈసారి కూడా అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రశాంత్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించాడు. నీతి నిజాయితీ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంటే.. అవినీతి, అక్రమాలు బాడీ బిల్డర్ గా రోజురోజుకు ముదిరిపోతున్నాయనే డిఫరెంట్ కాన్సెప్ట్ తో వేయిస్తంభాల గుడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించాడు. ఇందుకు ఒక వ్యక్తికి నీతి, నిజాయితీ అనే పేరు పెట్టి, అంబులెన్స్ లో వెంటిలేటర్ పై చికిత్స అందిస్తూ.. అవినీతి, అక్రమాలను సూచించే బాడీ బిల్డర్లతో నగరంలో ర్యాలీ నిర్వహించాడు. వినూత్నంగా ర్యాలీ నిర్వహించడంతో వాహనదారులు, రాకపోకలు సాగించే ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జ్వాలా అవినీతి వ్యతిరేక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ దేశంలో అవినీతి రాజ్యం ఏలుతోందన్నారు. నీతి, నిజాయితీ వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతుంటే అవినీతి బాడీ బిల్డర్ గా స్ట్రాంగ్ అవుతోందన్నారు. అవినీతి అధికారుల భరతం పట్టేందుకు ప్రభుత్వం ఫాస్ట్ కోర్టులు ఏర్పాటు చేయాలని, లంచగొండులపై కఠిన చర్యలు తీసుకుంటేనే అవినీతి నిర్మూలన సాధ్యం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులు అవినీతి, లంచగొండి తనానికి పాల్పడబోమంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రమాణాలు చేయాలని, ఏసీబీ ట్రాప్ అయిన అధికారులను సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. డయల్ 100 మాదిరిగానే డయల్ 1064 ద్వారా కూడా క్విక్ యాక్షన్ ఉండేలా ప్రభుత్వాలు చొరవ చూపాలని, మారుతున్న టెక్నాలజీ ఆధారంగా అవినీతి అధికారులపై నిఘా పెట్టి, దోషులను శిక్షించాలని కోరారు. దాదాపు పదేళ్లుగా ప్రశాంత్.. అవినీతిపై ఒంటరి పోరు చేస్తుండగా.. ఆయన ప్రయత్నాలతో కొందరిలోనైనా మార్పు వస్తుందేమో చూద్దాం.

## తెలంగాణలో ఐదు రోజులపాటు రాష్ట్రపతి పర్యటన

-మొదటిపేజీ తరువాయి

జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చెయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతుభీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండిపడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మబలిదానాలతో ఉద్యమిస్తున్నప్పుడు.. సమైక్యవాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మార్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

## 'ప్రజావాణి' కార్యక్రమాన్ని కొనసాగిస్తాం


-మొదటిపేజీ తరువాయి

తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రజల కోసమే ఉన్నామనే భావనను వారిలో అధికారులు కల్పించాలని సూచించారు. రాజ్యాంగ పీఠికలోని లక్ష్యాలను ప్రజలకు అందించాలని ప్రయత్నిస్తున్నామన్నారు.

## కబేళాలకు తరలిపోతున్న రాజన్న కోడెలు

**కరీంనగర్ :** వేములవాడ రాజన్న కోడెలకు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రాజన్న కోడెలను కబేళాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆగస్టు 12న 60 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయ ఈవో అప్పగించారు. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించినట్టు తెలుస్తోంది. దీంతో మంత్రి కొండా సురేఖ సిఫార్సుతో రాజన్న ఆలయ కోడెలు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వస్తున్నాయి.ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఫారసుతో తెచ్చిన 60 కోడెల్లో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగిలిన వాటి గురించి ఆరాతీయగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు గోశాల నిర్వాహకుడు వీటి రాజన్న కోడెల గురించి పొంతన లేని సమాధానాలు చెప్పడం అనుమానాలను పెంచుతోంది. గోశాల ముసుగులో గోవులను కబేళాలకు తరలిస్తున్నట్టు అతనిపై ఆరోపణలు వస్తున్నాయి.గీసుకొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబుకు వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన 60 కోడెలను ఇచ్చారు. కానీ.. అతను చెప్పిన గోశాలలో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగతా గోవులను విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన గతేడాది ఫిబ్రవరి 1న తమ కుటుంబ సభ్యుల పేరుతో రాజేశ్వర సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలుస్తోంది.గీసుకొండ మండలం గట్టుకిందిపల్లెలో డీబీఎం-38 సబ్ కెనాల్ పక్కన నాలుగు నెలల కిందట చిన్నపాక వేశారు. అందులోనే చిన్న గోశాల ఏర్పాటు చేశారు. ? తర్వాత వేములవాడ ఆలయం నుంచి 60 కోడెలను తీసుకొచ్చారు. అందులో 49 కోడెలను అమ్ముకున్నారని.. విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారువరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామంలో.. మంద స్వామి, రాంబాబు కలిసి ఐదేళ్ల కిందట హనుమాన్ గోశాలను నిర్వహించారు. పలు ఆలయాల నుంచి గోవులను తీసుకొచ్చి సంరక్షణ పేరిట వీరు కబేళాలకు విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబేళాలకు అమ్ముతుండగా తాము అడ్డుకుని పోలీసులకు పట్టిచ్చినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు.ఈ వ్యవహారం బయటకు రావడంతో.. హనుమాన్ గోశాలను మూసివేశారు. మళ్లీ కొత్తగా గట్టుకిందిపల్లెలో గోశాల ఏర్పాటు చేసి.. దీని ద్వారా దందా కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. తాను వేములవాడ నుంచి 60 కోడెలను తీసుకొచ్చింది వాస్తవమేనని గోశాల నిర్వాహకుడు రాంబాబు చెబుతున్నారు. కానీ.. ప్రస్తుతం తన వద్ద 11 ఉన్నాయని అంటున్నారు. తాను తీసుకొచ్చిన వాటిల్లో 26 కోడెలను తిరిగి వేములవాడలోని గోశాలలో అప్పగించానని చెబుతున్నారు. మిగతా వాటిల్లో కొన్ని చనిపోగా.. మరికొన్ని తీసుకొస్తుండగానే పారిపోయినట్లు వింత సమాధానాలు చెప్పారు.ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో.. పోలీసులు దృష్టి సారించారు. 49 కోడెలను అమ్మేసినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలిసింది. దీనిపై విచారణ చేస్తున్నామని, రాంబాబు ఒక్కరికే 60 కోడెలను ఎలా ఇచ్చారనే విషయమై వేములవాడ ఈవోకు లెటర్ రాశామని పోలీసులు చెబుతున్నారు. ఈవో నుంచి రిప్లై వచ్చాక.. దాన్నిబట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే.. ఈ వ్యవహారంలో మంత్రి సురేఖ సిఫారసు లెటర్ కీలకంగా మారింది. మంత్రి రాంబాబుకు లెటర్ ఎందుకు ఇచ్చారనే చర్చ జరుగుతోంది.

## చపాట మిర్చికి అరుదైన గుర్తింపు



**వరంగల్ :** వరంగల్ చపాట మిర్చి.. దేశంలో ఇది ఎంతో ఫేమస్. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పంట ఎక్కువగా పండిస్తారు. తాజాగా.. వరంగల్ చపాట మిర్చికి అరుదైన గుర్తింపు లభించనుంది. దీనిపై వరంగల్ జిల్లా రైతులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకమైన చపాట మిర్చికి.. జియోగ్రాఫికల్ ఇండెక్స్ లభించనుంది. వచ్చే ఏప్రిల్‌లో లభించనున్నట్టు అధికారులు చెబుతున్నారు.జియోగ్రాఫికల్ ఇండెక్స్ కోసం రెండేళ్ల కిందట చెన్నైలోని జియోగ్రాఫికల్ ఇండికేషన్ ఆఫ్ ఇండియాకు దరఖాస్తు చేశారు.తాజాగా ఇండియన్ పేటెంట్ కార్యాలయం దీనికి ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని జేవీఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం సైంటిస్ట్ భాస్కర్ వెల్లడించారు.చపాట మిర్చి విత్తన సేకరణ, సాగు విధానం, పంట లభ్యత, మార్కెటింగ్‌పై వివరాలను.. జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ జర్నల్ ప్రచురించినట్లు భాస్కర్ వివరించారు.వచ్చే ఏడాది మార్చి వరకు దీనిపై అభ్యంతరాలు స్వీకరించనున్నారు. వాటిని పరిశీలించాక ఏప్రిల్‌లో భౌగోళిక గుర్తింపు ఇవ్వనున్నారు. దీనిపై వరంగల్ జిల్లా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యూపీఐ ట్రాన్సాక్షన్..

## జనవరి 1 నుంచి కీలక మార్పులు..

జనవరి 1 నుండి యూపీఐ డబ్బు లావాదేవీ పరిమితులు మాత్రమే కాకుండా కొన్ని కొత్త నియమాలు కూడా అమలులోకి వస్తాయి. దీని ప్రకారం, UPI 123 పే ద్వారా చేసే లావాదేవీలకు ఎటువంటి సేవా ఛార్జీ విధించరు. అంతేకాకుండా. 2024 సంవత్సరం ముగుస్తుంది. 2025 సంవత్సరం రాబోతోంది. ఈ పరిస్థితిలో యూపీఐ లావాదేవీలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్యమైన నోటిఫికేషన్‌లను విడుదల చేసింది. కొత్త ఆర్‌బీఐ ద్రవ్య విధానం 2025 జనవరి నుంచి అమల్లోకి రానుంది. యూపీఐ సేవను ఉపయోగించే పబ్లిక్ ఈ నియమాలను తెలుసుకోవడం అత్యవసరం. యూపీఐ లావాదేవీలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన కొత్త నియమాలు, వాటి ద్వారా జరిగే మార్పులను వివరంగా చూద్దాం. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటించిన కొత్త నిబంధనలు డిజిటల్ మనీ లావాదేవీలపై ప్రత్యక్ష ప్రభావం, మార్పును చూపుతాయి. ముందుగా యూపీఐ లావాదేవీ పరిమితులకు తీవ్రమైన మార్పులు చోటు చేసుకోనున్నాయి. అంటే జనవరి 1 నుండి UPI 123 చెల్లింపు లావాదేవీ పరిమితిని పెంచారు. గతంలో UPI చెల్లింపు పరిమితి కేవలం రూ.5,000 కాగా, ఇప్పుడు దానిని రూ.10,000కి పెంచారు. రిజర్వ్ బ్యాంక్ ఈ కొత్త నిబంధనలను ప్రకటించినప్పటికీ, బ్యాంకులు, సర్వీస్ ప్రొవైడర్లు ఈ నిబంధనలను పాటించడానికి, వినియోగదారులకు సేవలను అందించడానికి సమయం ఇచ్చారు. ఈ వ్యవధి డిసెంబర్ 31తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో జనవరి 1 నుంచి ఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ నిర్ణయించింది. అలాగే, జనవరి 1 నుండి కొత్త యూపీఐ చెల్లింపులు చెల్లింపు లావాదేవీ పరిమితిని అనుసరించాలని బ్యాంకులకు సూచించింది. జనవరి 1 నుండి యూపీఐ డబ్బు లావాదేవీ పరిమితులు మాత్రమే కాకుండా కొన్ని కొత్త నియమాలు కూడా అమలులోకి వస్తాయి. దీని ప్రకారం, UPI 123 పే ద్వారా చేసే లావాదేవీలకు ఎటువంటి సేవా ఛార్జీ విధించరు. అంతే కాకుండా ఇంటర్నెట్ సర్వీస్ లేకుండా రెమిటెన్స్ సర్వీస్ కూడా అందించబోతోంది. అంటే బీచర్ ఫోన్ల ద్వారా ఐవీఆర్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్) నంబర్‌ను ఉపయోగించి డబ్బు లావాదేవీలు చేయవచ్చు. మీరు ఇంటర్నెట్ సేవతో మొబైల్ ఫోన్‌లను కలిగి ఉండవలసిన అవసరం లేదు.







# దేశంలో స్టార్టప్‌ల జోరు.. ఉద్యోగాల కల్పనలో తగ్గేదేలే.!

దేశంలోని యువత వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. చదువు పూర్తయిన వెంటనే సొంతంగా వ్యాపారం చేయాలని ఆలోచిస్తున్నారు. కొత్త ఆలోచనలతో సరికొత్త సంస్థలకు అంకురార్పణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో స్టార్టప్ ల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఒక వ్యాపారానికి సంబంధించిన ముందు రూపమే స్టార్టప్ అని చెప్పవచ్చు. వీటికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం కూడా చాలా బాగుంది. దేశంలో గుర్తింపు పొందిన స్టార్టప్ లు దాదాపు 55 పరిశ్రమల్లో 16.6 లక్షల ఉద్యోగాలు అందించాయి. పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం (డీపీఐఐటీ) తెలిపిన వివరాల ప్రకారం..

స్టార్టప్ లు సాంకేతికతకు అతీతంగా పనిచేస్తున్నాయి. దేశంలో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. వాటి సంఖ్యలో వేలల్లో కాదు, లక్షల్లో ఉండడం విశేషం. 2024 అక్టోబర్ 31 నాటికి అనేక ఉద్యోగాలు కల్పించాయి. ఐటీ సేవల్లో 2,04,119, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ లో 1,47,639, నిర్మాణ రంగంలో 88702, విద్యకు సంబంధించి 90,414, ఆహారం పానీయల రంగంలో 88,468, గ్రీన్ టెక్నాలజీలో 27,808, పునరుత్పాదక ఇంధనంలో 41,523, ప్రొఫెషనల్ సేవల్లో 94,060, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ లో 23,918, రోబోటిక్స్ రంగంలో 5,956 ఉద్యోగాలు అందించాయి. కేంద్ర ప్రభుత్వం 2016 జనవరి 1న స్టార్టప్ ఇండియా అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది ఎన్నో స్టార్టప్ లకు అంకురార్పణ గా నిలిచింది. వాటికి పెట్టుబడులను సమీకరించడంలో కీలకంగా వ్యవహరించింది. 19 అంశాల యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తూ స్టార్టప్ ల వికాసానికి చేయూత అందిస్తోంది. వాటికి రాయితీల కల్పన, ప్రోత్సాహకాల పంపిణీ, పెట్టుబడుల సమీకరణ, పరిశ్రమ వర్గాల సహకారం లభించేలా చర్యలు తీసుకుంటోంది. స్టార్టప్ ల ప్రగతి కోసం నిర్మాణాత్మక ఫ్రేమ్ వర్కును స్టార్టప్ ఇండియా చేపట్టింది. స్టార్టప్ ల కోసం ఫండ్స్ ఫండ్స్ (ఎఫ్ఎఫ్ఎస్), స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ (ఎస్ఐఎస్ఎఫ్ఎస్), క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ (సీజీఎస్ఎస్)ను అమలు చేస్తోంది. దేశంలోని స్టార్టప్ లకు ర్యాంకులు, నేషనల్ అవార్డులు అందజేస్తూ, ఇన్నోవేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సాహం అందిస్తోంది.

# అదిరే ఆఫర్ ప్రకటించిన బజాజ్



సాధారణంగా మోటారు సైకిళ్లన్నీపెట్రోలుతో నడుస్థాయి. ఏ కంపెనీ వాహనం తీసుకున్నా దానిలో పెట్రోలు పోయించాల్సిందే. ఇటీవల ఎలక్ట్రిక్ స్కూటర్ల సందడి నెలకొంది. ఇంట్లోని విద్యుత్ తో వీటి బ్యాటరీలను చార్జింగ్ చేసుకుని వినియోగించుకోవచ్చు. అయితే బజాజ్ ఆటో కంపెనీ ఫ్రీడమ్ 125 పేరుతో సీఎన్ జీ (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్)తో నడిచే మోటారు సైకిల్ ను విడుదల చేసింది. పెట్రోలు వాహనాలతో పోల్చితే దీనికి నిర్వహణ ఖర్చులు 50 శాతం తగ్గుతాయని తెలిపింది. గత జూలైలో రూ.95 వేల (ఎక్స్ ఫోరూమ్)కు విడుదల చేసింది. ప్రస్తుతం మరో పదివేల తగ్గింపు అమలు చేస్తుంది. ప్రపంచంలో పెట్రోలు, ఎలక్ట్రిక్ కాకుండా సీఎన్ జీ తో నడిచే మొట్టమెదటి మోటారు సైకిల్ ఫ్రీడమ్ 125. దీంతో ఈ బైక్ విడుదలకు ముందే వార్తల్లో నిలిచింది. దేశ మార్కెట్ లోకి జూలైలో ఘనంగా విడుదలైంది. ఐదు నెలల్లోనే రూ.పది వేల తగ్గింపుతో అందుబాటులోకి వచ్చింది. సీఎన్ జీతో పాటు పెట్రోలుతో కూడా ఈ బండి నడిచేలా ఏర్పాట్లు చేశారు. వాహన యజమాని తన అవసరాలన్ని బట్టి వినియోగించుకోవచ్చు. దేశంలోని డీలర్లకు దాదాపు 80 వేల ఫ్రీడమ్ 125 సీఎన్ జీ మోటారు సైకిళ్లను కంపెనీ సరఫరా చేసింది. ఐదు నెలల్లో దాదాపు 35 వేల వాహనాల అమ్మకాలు జరిగాయి. అయితే ధర తగ్గింపు వెనుక గల కారణాన్ని కంపెనీ మాత్రం వెల్లడించలేదు. సంవత్సరం పూర్తి కానున్నడంతో పెండింగ్ జాబితాను క్లియర్ చేసుకోవడానికి ఈ చర్యలు తీసుకుందని భావిస్తున్నారు. బజాజ్ ఫ్రీడమ్ 125 సీఎన్ జీ మోటారు సైకిల్ మూడు రకాల వేరియంట్లలో విడుదలైంది. వాటికి డ్రమ్, డ్రమ్ ఎల్ఈడీ, డిస్క్ ఎల్ఈడీ అని పేర్లు పెట్టారు. వీటిలోని మొదటి రెండు వేరియంట్లకు ధరలను కంపెనీ తగ్గించింది. డ్రమ్ వేరియంట్ ధర రూ.95 వేలు కాగా, దానిపై రూ.5 వేలు తగ్గించి, రూ.90 వేలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. డ్రమ్ ఎల్ఈడీ రూ.1.05 లక్షలు కాగా, దానిపై రూ.పదివేల తగ్గింపు ప్రకటించింది. దీంతో బండి రూ.95 వేలకు అందుబాటులోకి వచ్చింది. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. ఈ మోటారు సైకిల్ సీటు కింద సీఎన్ జీ ట్యాంక్ అమర్చారు. దీనిలో పాటు 125 సీసీ పెట్రోలు ఇంజిన్ కూడా ఏర్పాటు చేశారు. ఈ ఇంజిన్ నుంచి 9.4 బీహెచ్ పీ, 9.7 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది.

# సేవింగ్ ఖాతాలో ఎంత డిపాజిట్ చేయొచ్చు..

## ఆదాయపు పన్ను కొత్త నిబంధనలు

సేవింగ్స్ ఖాతాలలో పెట్టుబడి పెట్టే ప్రతి వ్యక్తి ఆదాయపు పన్ను శాఖ పైన పేర్కొన్న నిబంధనలను అనుసరించి డిపాజిట్ చేయాలి. ఈ పరిమితులకు మించి లావాదేవీలు జరిగితే సంబంధిత బ్యాంకులు ఐటీ శాఖకు రిపోర్ట్ చేస్తాయి. ప్రజలు తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకునేందుకు




సంబంధించి ఆదాయపు పన్ను శాఖ కీలక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ప్రజలు తమ బ్యాంకు సేవింగ్స్ ఖాతాల్లో రోజుకు ఎంత డబ్బు జమ చేసుకోవచ్చో.. ఏడాదిలో ఎంత డబ్బు జమ చేసుకోవచ్చో కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న పరిమితిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధిస్తామని ఆదాయపు పన్ను శాఖ స్పష్టం చేసింది.

ఈ సందర్భంలో బ్యాంకు సేవింగ్స్ ఖాతాల్లో డిపాజిట్ చేయడానికి ఆదాయపు పన్ను శాఖ ప్రకటించిన కొత్త పరిమితులు ఏమిటి, డిపాజిట్ ఉల్లంఘిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారు మరియు ఎంత జరిమానా విధిస్తారో వివరంగా చూద్దాం. ఇంతకు ముందు ప్రజలు తాము సంపాదించిన డబ్బును కరెన్సీ నోట్ల రూపంలో తమ ఇళ్లలో ఉంచుకునేవారు. కానీ బ్యాంకుల ప్రవేశంతో తమ అవసరాల కోసం మాత్రమే కొంత మొత్తాన్ని ఇంట్లో ఉంచుకుని మిగిలిన మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారు. డిపాజిట్ చేసిన సొమ్మును తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. మరికొందరు తమ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాము సంపాదించిన డబ్బును పొదుపు పథకాల్లో పెట్టుబడి పెడుతుంటారు. ఈ పరిస్థితిలో ఆదాయపు పన్ను శాఖ బ్యాంకు పొదుపు ఖాతాలలో డబ్బు డిపాజిట్ చేయడానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన నోటిఫికేషన్‌లను విడుదల చేసింది. సేవింగ్స్ ఖాతాలలో పెట్టుబడి పెట్టే ప్రతి వ్యక్తి ఆదాయపు పన్ను శాఖ పైన పేర్కొన్న నిబంధనలను అనుసరించి డిపాజిట్ చేయాలి.

# కార్లు యజమానులు గమనించాల్సిన అంశాలు ఇవే.!.



దేశంలో కారును వినియోగించేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. సురక్షిత ప్రయాణం, వ్యక్తిగత అవసరాలు తదితర వాటి కోసం దీన్ని కొనుగోలు చేస్తున్నారు. ఎలాంటి సమయంలోనైనా ప్రయాణం చేయడానికి వీలుగా కారును సిద్ధంగా ఉంచుకోవాలి. వీటిలో పగటి పూటి ప్రయాణానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ రాత్రి సమయంలో జర్నీకి మాత్రం లైట్లు కీలకంగా మారతాయి. వీటి నుంచి కాంతి బాగా వచ్చినప్పుడే ప్రయాణం సాఫీగా జరుగుతుంది. రోడ్డుపై గుంతలు, గోతులు స్పష్టంగా కనిపిస్తేనే వాహనం నడపడం సౌకర్యంగా ఉంటుంది. దీంతో చ్చాలామంది తమ కార్లలోని హాలోజెన్ హెడ్ ల్యాంపులను తీసివేసి ఎల్ ఈడీ బల్బులు ఏర్పాటు చేసుకుంటున్నారు. వీటివల్ల కాంతి ఎక్కువగా వస్తుంది. అయితే హెడ్ ల్యాంపులను ఇలా మార్చుకోవడం మంచి కాదని నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆటో పరిశ్రమలో ఎల్ఈడీ హెడ్ లైట్ల వాడకం సర్వసాధారణంగా మారింది. గతంలో ఇవి ప్రీమియం ఫీచర్ గా ఉండేవి. హై ఎండ్ కార్లలో మాత్రమే కనిపించేవి. అయితే కొన్నేళ్లుగా తక్కువ ధరకు లభించే మాస్ మార్కెట్ కార్లలోకి కూడా అందుబాటులోకి వచ్చాయి. కారులోని ఎల్ఈడీ హెడ్ ల్యాంపుల నుంచి కాంతి బాగా వస్తుంది. ప్రయాణం సమయంలో రోడ్డుపై చాలా దూరం ప్రసరిస్తుంది. హాలోజెన్ హెడ్ ల్యాంపుల నుంచి విడుదలయ్యే కాంతి పసుపు రంగులో ఉంటుంది. కానీ ఎల్ ఈడీల నుంచి తెల్లని కాంతి బయటకు వస్తుంది. కాంతి ఎక్కువగా రావడం వల్ల ప్రయాణానికి చాలా వీలుగా ఉంటుంది. దీంతో చాలా మంది తమ కార్లలోని ఓఈఎం హాలోజన్ హెడ్‌లైట్ బల్బులను మార్చి ఎల్ ఈడీ బల్బులను ఏర్పాటు చేసుకుంటున్నారు. వీటిని ఇన్ స్టాల్ చేసుకోవడం కూడా చాలా సులభం. ఎల్ఈడీ బల్బుల వల్ల కొన్ని సందర్భాల్లో డ్రైవర్లకు ఇబ్బంది కలుగుతుంది. వాహనం నడపడం కష్టంగా మారుతుంది.

# వంద విమానాలకు ఎయిరిండియా ఆర్డర్

టాటా గ్రూపులో భాగమైన ఎయిరిండియా కొత్తగా 100 విమానాలను కొనుగోలు చేయనుంది. ఇందుకోసం ఫ్రెంచ్‌కు చెందిన ఎయిర్‌బస్‌కు ఆర్డర్ ఇచ్చింది. ఇందులో పది ఎ350, 90 నారోబాడీ ఎ320తో పాటు ఫ్యామిలీ ఎయిర్‌క్రాఫ్ట్ ఎ321 నియో విమనాలున్నాయి. గతేడాది దేశీయ విమానయాన కంపెనీ ఎయిర్‌బస్‌కు 250 విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. దీంతో మొత్తం విమానాల ఆర్డర్ సంఖ్య 350కి పెరిగింది. ప్రస్తుత నిర్వహణ అవసరాల కోసం ఎయిర్‌బస్ ఫ్లైట్ అవర్ సర్వీసెస్ కాంపోనెంట్‌ను ఎంచుకున్నట్లు టాటా సన్స్, ఎయిర్ ఇండియా ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ పేర్కొన్నారు. భారతదేశ ప్రయాణికుల సంఖ్య ప్రపంచంలోని ఇతర దేశాల కంటే వేగంగా పెరుగుతోందన్నారు. కొత్తగా ఆర్డర్ ఇచ్చిన వంద ఎయిర్‌బస్ విమానాలు.. ఎయిర్‌లైన్స్‌ను వృద్ధి పథంలో తీసుకెళ్లడంతో పాటు భారతదేశాన్ని అనుసంధానించే ఎయిర్ ఇండియాను ప్రపంచ స్థాయి విమానయాన సంస్థగా మార్చే తమ మిషన్‌కు దోహదం చేయనుందన్నారు.






# మార్కెట్లలో ఒడిదుడుకులు

బ్యాంకింగ్, ఎఫ్ఎంసిజి స్టాక్స్‌ల్లో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లను నష్టాలకు గురి చేశాయి. రోజంతా ఒడుదొడుకులను ఎదుర్కొన్న.. బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 201 పాయింట్లు లేదా 0.25 శాతం కోల్పోయి 81,508.46కు పడిపోయింది. ఇంట్రాడేలో 81,783-81,412 మధ్య కదలాడింది. నిఫ్టీ 58.80 పాయింట్ల నష్టంతో 24,619.00 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ స్వల్పంగా తగ్గి 84.74 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్ 30లో హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు ఎల్అండ్‌టి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు అధికంగా లాభపడ్డాయి. నిఫ్టీలో ఫైనాన్సియల్ సర్వీసెస్, ఐటి, లోహ, రియాల్టీ సూచీలు రాణించాయి.




# ఆర్బీఐ నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా నియమితులయారు. ప్రస్తుతం ఆయన కేంద్ర రెవెన్యూ శాఖ కార్యదర్శిగా పని చేస్తున్నారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం డిసెంబర్ 10తో ముగియనుంది. శక్తికాంత 2018లో ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీ కాలం 2021లోనే ముగియగా మోడీ సర్కార్ మరో మూడేండ్లు పొడిగించింది. ప్రధాని మోడీకి అప్తమిత్రుడిగా గుర్తింపు పొందిన దాస్ పదవీకాలం నేటితో ముగియడంతో క్యాబినెట్ నియామకాల కమిటీ నూతన గవర్నర్‌గా మల్హోత్రాను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్‌కు చెందిన మల్హోత్రా ఆర్బీఐకి 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. డిసెంబర్ 11 నుంచి మూడేండ్ల పాటు ఆయన ఈ పదవీలో కొనసాగుతారు. ఐఐటీ కాన్పూర్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అమెరికా ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ చేశారు. ఫైన్స్, పన్నులు, ఆర్థిక, విద్యుత్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా సర్వీసు అనుభవం కలిగి ఉన్నారు.

# మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలి

న్యూఢిల్లీ: ఏడాదిన్నర కాలంగా అల్లర్లతో అల్లాడుతున్న మణిపూర్‌లో శాంతి, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాష్ కరత్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి, సామరస్యం, సాధారణ పరిస్థితులను నెలకొనేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జంతర్ మంతర్ వద్ద ఇండియా బ్లాక్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం ఇండియా బ్లాక్ నేతలు.. తక్షణమే మణిపూర్‌లో పర్యటించాలని ప్రధాని మోడీకి వినతిపత్రం సమర్పించారు. అలాగే, మణిపూర్‌లో హింసకు ప్రధాని బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ప్రాణాలకు, ఆస్తులకు భద్రత లేకుండా పోయిందన్నారు. సుదీర్ఘంగా కర్ఫ్యూ, ఇంటర్నెట్ నిషేధం, ధరల పెరుగుదల, మందుల కొరత, జాతీయ రహదారుల దిగ్బంధనం, కిడ్నాప్‌లు ప్రజలను అభద్రతా స్థితిలోకి నెట్టాయని అందులో పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌ను అగ్నిగుండంగా మారడానికి అనుమతిచ్చిన ముఖ్యమంత్రిని వెంటనే తప్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సమన్వయకర్త ప్రకాష్ కరత్.. మాట్లాడుతూ బీజేపీ ప్రజలను విభజించి పాలించే సూత్రంపై పని చేస్తోందని విమర్శించారు. మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు లేకుండా అక్కడి ప్రజలను హింసిస్తున్నారన్నారు. ప్రజలపై హింస మంచిది కాదనీ, మణిపూర్ కూడా ఇండియాలోనే భాగమని ప్రధాని తెలుసుకోవాలని సూచించారు. ఏడాదన్నరగా అక్కడ అరాచకం జరుగుతుంటే, కేంద్రం ఏమీ జరగనట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంటనే మణిపూర్‌లో సాధారణ పరిస్థితులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి, మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఓక్రమ్ ఇబోబీ సింగ్, డి. రాజా, కాంగ్రెస్ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోరు, ఎంపీలు జాన్ బ్రిట్టాస్, ఎఎ రహీం, రాజారామ్ సింగ్ కుష్వాహ,అంగోమ్‌చా బిమోల్, జోతిమణి, శశి థరూర్, ఎన్‌కె ప్రేమచంద్రన్, రబీకుల్ హుస్సేన్, సలోంగ్ సంగ్మా, సుపోన్ మెరిన్ జమీర్, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, సీపీఐ(ఎం) మణిపూర్ రాష్ట్ర కార్యదర్శి శాంత క్షత్రిమయుం, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్, గిరిష్ చోదంకర్, కన్నయ్య కుమార్ (ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లు), మయూక్ బిస్వాస్, ఆరిఫ్ సిద్ధిక్ (ఎస్ఎఫ్ఐ), వరుణ్ చౌదరి (ఎన్ఎస్‌యూఐ), ఉదరు చిబ్ (యూత్ కాంగ్రెస్) పాల్గొని మాట్లాడారు.



## ప్రపంచం వేడెక్కుతోంది
## ప్రతికూల వాతావరణ పరిస్థితులే కారణం

న్యూఢిల్లీ: ఈ ఏడాది జనవరి-నవంబర్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ఉష్ణోగ్రతలు 1.5 సెల్సియస్ డిగ్రీలు పెరిగాయి. గత సంవత్సరం అనేక దేశాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు ఆ రికార్డును అధిగమించే అవకాశం ఉంది. నవంబరులో కూడా వాతావరణం వేడిగా ఉన్నదని సీ3ఎస్ తెలిపింది. అసాధారణ ఉష్ణోగ్రతలకు ఇది ఉదాహరణ. ఇటలీ, దక్షిణ అమెరికాలో కరువు ప్రళయతాండవం చేసింది. నేపాల్, సూడాన్‌తో పాటు యూరప్‌లోని కొన్ని ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మెక్సికో, మాలీ, సౌదీ అరేబియాలోని కొన్ని చోట్ల వీచిన తీవ్రమైన వడగాల్పులు వేలాది మందిని బలి తీసుకున్నాయి. అమెరికా, ఫిలిప్పీన్స్‌లో సంభవించిన తుపానులు విధ్వంసాన్ని సృష్టించాయి. మానవ ప్రేరేపిత వాతావరణ మార్పుల కారణంగానే ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయి. కార్బన్ ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకురావాలని ప్రపంచ దేశాలు ప్రతినబూని నప్పటికీ ఈ ఏడాది సీఓ2 ఉద్గారాలు రికార్డు స్థాయికి చేరే అవకాశం ఉంది. భవిష్యత్తులో సంభవించే వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడానికి తక్షణ చర్యలు అవసరమని నిపుణులు సూచించారు. లా నినా వృద్ధి చెందితే ఈ ఏడాది కంటే వచ్చే సంవత్సరం వాతావరణం కొంత చల్లగా ఉండవచ్చునని, అయితే ఇప్పటికీ ప్రమాదకరమైన వడగాల్పులు, తీవ్ర వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూనే ఉన్నామని లండన్‌లోని ఇంపెరియల్ కళాశాల సీనియర్ అధ్యాపకుడు ఫ్రెడ్రిక్ ఒట్టో హెచ్చరించారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు ఐరాస ఇటీవల జరిపిన చర్చల సందర్భంగా 300 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది. అయితే పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఇది ఏ మాత్రం సరిపోదని పేద దేశాలు పెదవి విరిచాయి.

## మణిపూర్ హింసాకాండ
## రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం

న్యూఢిల్లీ: మణిపూర్‌లో గత ఏడాది మే నుంచి కొనసాగుతున్న హింసాకాండలో నేపథ్యంలో పూర్తిగా, పాక్షికంగా దగ్ధమైన భవనాలు, లూటీలు, అక్రమణలు గురించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. అలాగే అక్రమంగా ఆస్తులను అక్రమించిన వారిపై తీసుకున్న క్రిమినల్ చర్యలు, యజమానులకు చెల్లించిన పరిహారం వంటి వివరాలను కూడా అందించాలని పేర్కొంది. హింసాకాండ కారణంగా నిరాశ్రయులైన ప్రజలు దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషన్‌దారుల తరపున న్యాయవాదులు 'మణిపూర్‌లో హింసాకాండ అంతం కాలేదు. భారత ప్రభు త్వంపై అక్కడి ప్రజలు విశ్వాసం కోల్పోయారు' అని తెలిపారు. 'అది మాకు తెలుసు' అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. మణిపూర్ రాష్ట్రం తరుపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు పైన తెలిపిన ఆదేశాలను జారీ చేసింది. పూర్తి వివరాలను సీలు చేసిన కవరులో అందించాలని తుషార్ మెహతాను ఉద్దేశించి ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. వివరాలను అందిస్తామని తుషార్ మెహతా సమాధానం ఇచ్చారు. అయితే ఇలాంటి పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించనవసరం లేదని, కోర్టు నియమించిన జస్టిస్ గీతా మిట్టల్ ప్యానెల్ ముందు కూడా ఉంచవచ్చునని తెలిపారు. హింసాకాండను ఆపడానికి, ఆందోళనకారుల నుంచి ఆయుధాలను, మందుగుండును స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తదుపరి విచారణను 2025 జనవరి 20 నుంచి ప్రారంభమయ్యే వారానికి ధర్మాసనం జాబితా చేసింది.

# రష్యాలో అసద్‌కు ఆశ్రయం

మాస్కో : సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అసద్‌కు రష్యా ఆశ్రయం కల్పించింది. అధ్యక్షుడు పుతిన్ స్వయంగా దీనికి ఆమోదం తెలిపారని క్రెమ్లిన్ (రష్యా అధ్యక్ష భవనం) ప్రకటించింది. రాజకీయ ఆశ్రయం కల్పించాలన్న అసద్ అభ్యర్థనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా ఆమోద ముద్ర వేశారని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ సోమవారం వెల్లడించారు. ప్రస్తుతానికి ఈ నేతల మధ్య ఎలాంటి సమావేశం లేదని స్పష్టం చేశారు. అసద్ ఆచూకీ గురించి వివరాలు చెప్పేది కూడా ఏమీ లేదన్నారు. అసద్‌కు రాజకీయ ఆశ్రయం ఎలా లభించిందని ప్రశ్నించగా ఇటువంటి నిర్ణయాలు దేశాధినేత జోక్యం లేకుండా జరగవని, ఇది పుతిన్ సొంత నిర్ణయమని చెప్పారు. సిరియాలోని రష్యా మిలటరీ స్థావరాల భవితవ్యం గురించి ప్రశ్నించగా దాని గురించి ఇప్పుడే మాట్లాడడం తొందరపాటు అవగలదని పెస్కోవ్ వ్యాఖ్యానించారు. ఈ స్థావరాల గురించిన చర్చలు సిరియా కొత్త నేతలపై ఆధారపడి వుంటుందన్నారు. ప్రస్తుతం అక్కడ అస్థిరత నెలకొందన్నారు. సిరియాలో అకస్మాత్తుగా



తలెత్తిన పరిణామాలు రష్యా సహా యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయన్నారు. ఎవరైతే అధికారంలో వున్నారో వారితో చర్చలు జరిపేందుకు ఇంకా సమయముందన్నారు.

తమకు కూడా దేశంలోని దౌత్య కార్యాలయాలను అస్థిరపరిచే ఆలోచన లేదని సిరియా ప్రతిపక్ష బలగాలు స్పష్టం చేశాయి. సాయుధ తిరుగుబాటు దళాల ఆక్రమణతో సిరియా నుండి పారిపోయిన అసద్ రష్యా చేరుకున్నారని వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ ప్రకటనతో ఒక స్పష్టత వచ్చింది.ల

అసద్ ప్రభుత్వం కూలిపోయిన నేపథ్యంలో మాస్కోలోని సిరియన్ ఎంబసీపైన సిరియా ప్రతిపక్షం పతాకం ఎగిరింది. ఎంబసీ చుట్టూ పరిస్థితులు ప్రశాంతంగా వున్నాయని, అంతా సాధారణంగా సాగిపోతోందని మీడియా వ్యాఖ్యానించింది. స్పెయిన్, గ్రీస్, సెర్బియా, స్వీడన్‌లతో సహా పలు దేశాల్లో సిరియా ఎంబసీలపై కొత్త పతాకం రెపరెపలాడింది.

# ఉక్రెయిన్‌కు అమెరికా నుంచి డాలర్ల వరద

వాషింగ్టన్ : అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేశారు. ఆ దేశానికి మళ్లీ డాలర్ల వరదను పారించారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసే రోజు దగ్గరపడే కొద్దీ.. బైడెన్ సర్కారు ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేస్తుండటం గమనార్హం. తాజాగా ఉక్రెయిన్‌కు దీర్ఘకాలంలో దాదాపు బిలియన్ డాలర్లు (రూ. 8.4వేల కోట్లు) సాయం చేస్తామని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ప్రకటించారు. ఇప్పటికే దేశ కాంగ్రెస్ ఆమెదముద్ర వేసిన ప్యాకేజీల మొత్తాన్ని ట్రంప్ కార్యవర్గం అధికారం చేపట్టకముందే.. కీవ్‌కు అందజేసేందుకు తొందరపడుతోంది. "త్వరలోనే ఈ బాధ్యత కొత్త ప్రభుత్వం చేతికి వెళ్తుంది.

వారే ఈ యుద్ధం ఏ మార్గంలో వెళ్లాలో నిర్ణయిస్తారు. మేము కొన్నేండ్లుగా వేసిన బలమైన పునాదిపై వారూ ముందుకెళతారని ఆశిస్తున్నాను" అని లాయిడ్ ఆస్టిన్ వివరించారు. ఈ తాజా ప్యాకేజీల్లో డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థల్లో వాడే మందుగుండు సామగ్రి వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధం ఉన్న దశను బట్టి వీటి అవసరం చాలా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్ సెక్యూరిటీ అసిస్టెన్స్ ఇనిషియేటివ్ కార్యక్రమం కింద వీటిని అందిస్తున్నారు. భవిష్యత్తులో యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఆయుధ సామగ్రి అందజేస్తున్నామని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ఇటీవలే ప్రకటించారు. తాజాగా దానికి అదనంగా 988 మిలియన్ డాలర్ల సామగ్రిని ఇస్తామని బైడెన్ కార్యవర్గం ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చింది. అమెరికా నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటి వరకు 62 బిలియన్ డాలర్లు ఆయుధాలు, ఇతర సాయం అందించారు. ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడులను గణనీయంగా పెంచంది. దీనికి తోడు ఉత్తర కొరియా దళాలు కూడా వచ్చి పోరాడటం మొదలు పెట్టాయి. అమెరికా మిత్ర దేశమైన డెన్మార్క్ ఇప్పటికే ఉక్రెయిన్‌కు రెండో విడత సాయం కింద ఎఫ్-16 యుద్ధ విమానాలను ఇటీవలే అందించింది. వీటి సాయంతో తాము రష్యా క్షిపణులను కూలుస్తున్నట్టు జెలెన్స్కీ కూడా ధ్రువీకరించారు. రెండేండ్ల నుంచి జరుగుతున్న భీకర యుద్ధంలో నాటో కూటమి ఉక్రెయిన్‌కు అండగా నిలిచింది. ఇటీవల రష్యా భూభాగంలో దాడులకు వీలుగా దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికి కూడా అమెరికా నుంచి కీవ్‌కు అనుమతులు లభించాయి.

# 43 వేల మంది సైనికుల్ని కోల్పోయాం



కీవ్: ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో ఇరువైపుల భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగినట్టు నివేదికలు అంచనా వేస్తున్నాయి. వీటికి సంబంధించి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కీలక ప్రకటన చేశారు. దాదాపు మూడేండ్లుగా చేస్తున్న యుద్ధంలో 43వేల మంది సైనికులను కోల్పోయామన్న ఆయన.. మరో 3.70లక్షల మది సైనికులు గాయాలపాలయ్యారని వెల్లడించారు. డోనాల్డ్ ట్రంప్ మక్రాన్‌లతో భేటీ అయిన ఆయన.. భవిష్యత్తులో మరోసారి రష్యా దాడి చేసే అవకాశం లేనివిధంగా శాంతి ఒప్పందం అవసరమన్నారు. "శాంతికి విఘాతం కలిగించడానికి రష్యా ప్రయత్నాలు చేసింది. మాపై దురాక్రమణకు పాల్పడింది. మాకు న్యాయమైన, శాశ్వత శాంతి అవసరమని డోనాల్డ్ ట్రంప్‌తో చెప్పా. గతంలో మాస్కో పదే పదే వ్యవహరించినట్టుగా కాకుండా మరో సారి తమ శాంతికి విఘాతం కలగకుండా ఆ ఒప్పందం ఉండాలి" అని జెలెన్స్కీ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి తేవాలని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు.

# కర్నాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ ఎం కృష్ణ ఇకలేరు



బెంగళూరు: కర్నాటక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి ఎస్ ఎం కృష్ణ(92) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని తన నివాసం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. 1999 నుంచి 2004 మధ్య కర్నాటక ముఖ్యమంత్రిగా ఎస్ ఎం కృష్ణ పని చేశారు. 2004-08 మధ్య మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలందించారు. 2009-12 మధ్య విదేశాంగ శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు. రాజకీయ నాయకుడిగా సేవలందించినందుకు 2023లో పద్మవిభూషణ్ అవార్డు ఆయనను వరించింది. 1932 మే 1న కర్నాటక రాష్ట్రం మైసూర్ జిల్లాలోని సోమనహల్లి గ్రామంలో జన్మించారు. ఆయన భార్య ప్రేమ, కూతురు మాళవిక కృష్ణ ఉన్నారు. 1967లో పిఎస్‌పి నుంచి ఎంఎల్‌ఎగా గెలిచారు. అనంతరం 1968లో మాండ్య లోక్ సభ్య సభ్యుడిగా గెలిచారు. ఆయన కేంద్ర పరిశ్రమల, ఆర్థిక శాఖ సహాయ మంత్రి, కర్నాటక శాసన సభ స్పీకర్, కర్నాటక ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవకుడిగా పని చేశారు.

# తులసి ఆకులు తింటే ఈ రోగాలన్నీ మాయం..



తులసి ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసి ఆరోగ్యకరమైన రక్త ప్రవాహాన్ని నిర్వహించడానికి, కొలెస్ట్రాల్ సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోజూ ఉదయాన్నే. మన ప్రకృతిలో ఉన్న అనేక మొక్కలు, వృక్షాలలో ఎన్నో ఔషధ గుణాలు నిండివున్నాయి. అందులో అతి ముఖ్యమైనది అత్యంత పవిత్రమైనది తులసి మొక్క. మన పూర్వీకుల కాలం నుంచి తులసిని అత్యంత పవిత్రమైనదిగా కొలుస్తూ వస్తున్నారు. పురాణాలలో కూడా తులసి మొక్కను విష్ణుమూర్తికి అత్యంత ప్రీతిపాత్రమైనదిగా భావిస్తారు. ఇలాంటి తులసిని నేడు ఔషధాల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. తులసిలోని ఔషధ గుణాలు ఆరోగ్యంతోపాటు సౌందర్య పోషణలో కూడా మేలు చేస్తాయి. తులసిలోని కొమ్మలు, ఆకులు, విత్తనాలు, కాడలు, వేర్లు, వేర్ల దగ్గరి మట్టి కూడా ఔషధ గుణాలను కలిగి ఉంటాయని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి తులసిలోని మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఆయుర్వేదం ప్రకారం తులసి అనేక ఔషధ గుణాలు కలిగిన మొక్క. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మ వ్యాధులను నివారించడానికి తులసిని ఉపయోగిస్తారు. తులసిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. తులసిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా శరీరాన్ని రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ చలికాలంలో తులసి ఆకులను తేనెలో ముంచి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే జలుబు, తుమ్ములు, దగ్గు, గొంతునొప్పి మొదలైన వాటి నుండి ఉపశమనం పొందవచ్చు. తులసిలో శరీరంలో మంటను తగ్గించే సమ్మేళనాలు ఉన్నాయి. తులసి ఆకులతో టీ తయారు చేసుకుని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి శరీర, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి ఆకులను నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. ఇది జీర్ణక్రియను కూడా సులభతరం చేస్తుంది. తులసిలో ఉండే యూజీనాల్ అనే సమ్మేళనం టైప్ 2 డయాబెటిస్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. తులసి ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసి ఆరోగ్యకరమైన రక్త ప్రవాహాన్ని నిర్వహించడానికి, కొలెస్ట్రాల్ సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోజూ ఉదయాన్నే తులసి టీ తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది



# మాగిన అరటిపండ్లలో పోషకాలు..!

సాధారణంగా పండిన అరటి పండ్లతో పోలిస్తే బాగా పండిన అరటి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కణ నష్టాన్ని నిరోధిస్తుంది. అంతర్గత డ్యామేజీలు, ఫ్రీ రాడికల్స్ వలన కలిగే కణాల నష్టాన్ని తగ్గించడానికి బాగా పండిన అరటి పండు ఉపయోగపడుతుంది. అరటి పండ్లు అల్సర్స్ సమస్యతో బాధపడుతున్న వారికి, అత్యంత లాభదాయకమైన పండుగా ఉంటుంది. అల్సర్ సమస్యతో ఉన్న వ్యక్తి నిస్సంకోచంగా ఈ పండిన అరటి పండును తినొచ్చంటున్నారు. అలాగే, పండిన అరటి పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. మరియు సోడియం నిక్షేపాలు తక్కువగా ఉంటాయి. ఇది మీ కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడంలో మేలుచేస్తుంది. ఒక మోస్తరుగా పండిన అరటి పండ్ల కన్నా బాగా పండిన అరటి పండ్లలోనే పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బాగా పండిన అరటి పండ్లను తింటే శక్తి బాగా లభిస్తుంది. దీంతో అలసిపోకుండా పనిచేయవచ్చు. వీటిలో ఐరన్ కూడా అధికంగా ఉంటుంది. ఇది అనీమియా సమస్యను నివారిస్తుంది. రక్త స్థాయిలను సహజ సిద్దంగా పెంచడానికి సహాయపడుతుంది.

# క్యాన్సర్‌ని కూడా ఖతం చేసే శక్తివంతమైన పండు..!

సపోటా పండు ఇష్టపడని వారంటూ ఉండరనే చెప్పాలి. భిన్నమైన తీపి రుచితో ఉండే ఈ పండులో ఎన్నో ఆరోగ్యకరమైన పోషకాలు నిండివున్నాయి. ముఖ్యంగా ఐరన్, కాపర్, పొటాషియం, ఫైబర్ ఇతర పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సపోటా మన దేశం పండు కాదని తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఇది స్పెయిన్‌కు చెందినది. ఈ చెట్లు మధ్య అమెరికాలో పుష్కలంగా కనిపిస్తాయి. స్పెయిన్ నుండి నావికులు ఈ పండు విత్తనాలను భారతదేశానికి తీసుకువచ్చి ఇక్కడ పెంచడం ప్రారంభించారని సమాచారం. చలికాలంలో సపోటా లాభాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు. శీతాకాలంలో తరచూ సపోటా తింటే చాలా లాభాలున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సపోటాలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటికి మేలు




చేస్తుంది. సపోటాలో సహజమైన గ్లూకోజ్ పుష్కలంగా ఉంటుంది. ఇది పుష్కలంగా శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా మలబద్దకం సమస్యతో బాధపడుతున్న వారు ప్రతిరోజు సపోటా పండు తీసుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడవచ్చునని నిపుణులు చెబుతున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంలో సపోటా పండు సహాయపడుతుంది. సపోటాను తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. రాత్రి పూట నిద్ర సమస్యతో బాధపడేవారు ఈ పండు తినడం వల్ల సుఖంగా నిద్రపోతారు. సపోటా పండు తినడం వల్ల వృద్ధాప్య ఛాయలు దూరం అవుతాయి. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా సపోటా తీసుకోవడం వల్ల మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నరాల ఒత్తిడిని, బలహీనతను తగ్గించడంలో సపోటా పండ్లు సహాయపడతాయి. సపోటా పండ్లు తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్య తగ్గుతుంది. అధిక బరువు తగ్గడంలో, జుట్టు రాలడాన్ని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. శరీరంలో వచ్చే ఇన్ ప్లామేషన్ ను తగ్గించడంలో అనేక విధాలుగా సపోటా పండ్లు సహాయపడతాయి. సపోటాలో లభించే విటమిన్ ఎ ఊపిరితిత్తులు- నోటి క్యాన్సర్ నుండి రక్షిస్తుంది. ఎముకలను బలపరిచే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ కూడా సపోటాలో ఉన్నాయి. సపోటాలో రక్తస్రావ నివారిణి, విరేచన నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇది తింటే రక్తస్రావం ఆగిపోతుంది, పైల్స్, విరేచనాలలో ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. సపోటాలో మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. సపోటాలో యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు ఉన్నాయి. ఇవి వాపు- నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

# డైలీ ఇలాంటి తప్పులు చేస్తేనే కిడ్నీల్లో రాళ్లు మళ్లీ మళ్లీ వస్తాయంట..

కిడ్నీలో రాళ్లు బాధాకరమైన సమస్య.. కాల్షియం, ఆక్సలేట్లు, యూరిక్ యాసిడ్, ఇతర మూలకాలకు సంబంధించిన స్పటికాలు మూత్రపిండాలలో పేరుకుపోయినప్పుడు ఇలా (కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటం) జరుగుతుంది. కిడ్నీ స్టోన్స్ అనేది ఆరోగ్య పరిస్థితి.. ఇది ఒకసారి నయమైతే, మళ్లీ మళ్లీ పునరావృతమవుతుంది. కిడ్నీలో రాళ్లు బాధాకరమైన సమస్య.. కాల్షియం, ఆక్సలేట్లు, యూరిక్ యాసిడ్, ఇతర మూలకాలకు సంబంధించిన స్పటికాలు మూత్రపిండాలలో పేరుకుపోయినప్పుడు ఇలా (కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటం) జరుగుతుంది. కిడ్నీ స్టోన్స్ అనేది ఆరోగ్య పరిస్థితి.. ఇది ఒకసారి నయమైతే, మళ్లీ మళ్లీ పునరావృతమవుతుంది. అయితే, కిడ్నీ స్టోన్స్ పరిణామం, నొప్పి తదితర అంశాల ప్రకారం చికిత్సను అందిస్తారు.. మూత్రపిండాల్లో రాళ్ల సంకేతాలు, లక్షణాలు మీరు మూత్రం పోసే సమయంలో తీవ్రమైన నొప్పి, వికారం, వాంతులు, జ్వరం, చలి, ఇన్ఫెక్షన్ తదితర విషయాలను కలిగి ఉంటాయి. కిడ్నీ నొప్పి ఎక్కువగా వెన్ను పైభాగాన్ని ప్రభావితం చేస్తుంది.. ఇది తరచుగా లోతుగా అనిపిస్తుంది. ఇది వెన్నెముక కుడి లేదా ఎడమ చుట్టూ, పక్కటెముక క్రింద, దిగువ వెనుక పొత్తికడుపు ప్రాంతంలో.. సాధారణంగా ఒక వైపున తీవ్రమైన నొప్పి వస్తుంది.. ఇది రెండు వైపులా అరుదుగా సంభవిస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు కొన్ని నెలలకొకసారి కిడ్నీలో రాళ్లతో ఇబ్బంది పడుతుంటే, ఈ కథనం మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనికి గల కారణాన్ని.. దీనిని నివారించడానికి కొన్ని ప్రభావవంతమైన చర్యలను ఇక్కడ మేము మీకు తెలియజేస్తున్నాము. అవేంటో తెలుసుకోండి.

తక్కువ నీరు త్రాగడం: నీటిని తీసుకోకపోవడం వల్ల శరీరంలో నీటి లోపం ఏర్పడుతుంది.. దీని కారణంగా మూత్రపిండాలలో ఖనిజాలు పేరుకుపోతాయి. ఈ మూలకాలు క్రమంగా రాళ్లుగా మారుతాయి. మీరు తగినంత నీరు త్రాగకపోతే, మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది.. ఇది చాలా తరచుగా జరగవచ్చు. తప్పుడు ఆహారపు అలవాట్లు: కొవ్వు, ఉప్పు, చక్కెర, అధిక ప్రొటీన్‌లు అధికంగా ఉండే ఆహారం మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుంది. ముఖ్యంగా బచ్చలికూర, చాక్లెట్, మాంసాహారం వంటి ఆక్సలేట్లు, యూరిక్ యాసిడ్ అధికంగా ఉండే ఆహారాలు మూత్రపిండాల్లో రాళ్లను ప్రోత్సహిస్తాయి. వారసత్వం: కుటుంబంలో ఎవరికైనా కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే, మీకు కూడా ఈ సమస్య వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది జన్యుపరమైన సమస్య కావచ్చు.. దీనిని నివారించడం కొంచెం కష్టం కావచ్చు. కిడ్నీ ఇన్ఫెక్షన్: పదేపదే కిడ్నీ ఇన్ఫెక్షన్ రాళ్ల సమస్యను కూడా కలిగిస్తుంది.. ఎందుకంటే ఇన్ఫెక్షన్ కారణంగా కిడ్నీలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.



# పసుపు నీళ్లు తాగితే ఇన్ని ప్రయోజనాలా?

మన దేశంలో పసుపు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. ఆధ్యాత్మికం, సంప్రదాయం, ఆరోగ్య పరంగా పసుపు అత్యంత కీలకమైన సుగంధ ద్రవ్యంగా చెబుతారు. అందుకే ఎన్నో ఏళ్లుగా పసుపును ఓ సంప్రదాయ మెడిసిన్ గా మన దేశంలో ఉపయోగించబడుతుంది. పసుపులో ఉండే అనేక ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే పసుపుతో చేసిన వంటకాలు తినడం వల్ల కూడా మెరుగైన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే పరగడపున పసుపు నీళ్లు తాగడం ద్వారా కూడా అనేక లాభాలు పొందవచ్చు. అవేంటో తెలుసుకుందాం. పరగడపున పసుపు నీళ్లు తాగడం వలన శరీర బరువును నియంత్రించుకోవచ్చు. పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీర బరువు పెరగకుండా కాపాడతాయి. పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్ నుంచి కాపాడుతాయి. ప్రతిరోజూ పసుపు నీటిని తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతూ ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో సహాయపడుతుంది. పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. గ్యాస్ సమస్య తగ్గుతుంది. పసుపు జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో పసుపు నీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. డయాబెటిక్ బాధితులకు మంచిది. పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలతో కూడిన పదార్థం ఉంటుంది. పసుపు నీటిని క్రమం తప్పకుండా



తాగడం వల్ల మీ శరీరంలో మంట తగ్గుతుంది. దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో ఇది మీకు సాయపడుతుంది. కర్క్యుమిన్‌కు క్యాన్సర్‌ను నిరోధించే సామర్థ్యం ఉందని ప్రయోగశాలల్లో నిర్వహించిన అనేక అధ్యయనాల్లో తేలింది. పసుపు నీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పసుపు నీళ్లు తాగడం ద్వారా కొలెస్ట్రాల్ శాతం తగ్గి శరీరంలో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అల్జీమర్స్ వ్యాధి బారినపడకుండా మనల్ని మనం కాపాడుకునేందుకు పరగడపున పసుపు నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి. అంతేకాదు.. పసుపు నీళ్లు తాగడం వల్ల రక్తాన్ని శుద్ధి చేసుకోవచ్చు. తద్వారా శరీరంలో విషపదార్థాలను తొలగించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. పసుపు నీళ్లను తాగడం ద్వారా శరీరంలో గాల్‌బ్లాడర్ ద్వారా బైల్ ఉత్పత్తి పెరుగుతుంది. పసుపు నీళ్లలోని యాంటీ క్యాన్సర్ గుణాలు శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి.

# అన్నం లేదా రోటి..ఏది తింటే బరువు తగ్గుతారు?

చాలా మందికి బరువు తగ్గాలని ఉంటుంది..అయితే త్వరగా వెయిట్ లాస్ అవ్వడానికి రోటి తింటే మంచిదా లేక అన్నం తింటే మంచిదా..ఈ డౌట్ మీకు ఉందా.. అయితే అన్నం లేదా రోటి ఏది తింటే బరువు తగ్గుతారంటే? బరువు తగ్గాలంటే కార్బోహైడ్రేట్ల తక్కువ ప్రోటీన్‌ను ఎక్కువ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తూ ఉంటారు. అయితే మన భారతదేశంలో ప్రతి భోజనంలో బియ్యం లేదా రోటీలు ఉండాల్సిందే.. కానీ అందులో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అయితే బరువు తగ్గేదేలా అని అనుకుంటున్నారా? బరువు తగ్గాలంటే కార్బోహైడ్రేట్ల తక్కువ ప్రోటీన్‌ను ఎక్కువ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తూ ఉంటారు. అయితే మన భారతదేశంలో ప్రతి భోజనంలో బియ్యం లేదా రోటీలు ఉండాల్సిందే.. కానీ అందులో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అయితే బరువు తగ్గేదేలా అని అనుకుంటున్నారా? బరువు



తగ్గాలని అనుకునేవారు రాత్రి పూట తేలికపాటి భోజనం తీసుకోవాలి. అయితే వారికి ఒక్క డౌట్ ఉంటుంది. అన్నం రోటీలో ఏది తీసుకుంటే బెటర్ అని..వరిలో అతితక్కువ సోడియం కంటెంట్ ఉంటుంది. అలాగే 120 గ్రాముల గోధుమలలో 190 %ఎమ్ణ% సోడియం ఉంటుంది. 60 గ్రాముల బియ్యంలో 80 కేలరీలు, 1 గ్రా ప్రోటీన్, 0.1 గ్రాముల కొవ్వు, 18 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. రోటీని గోధుమల నుండి తయారు చేస్తారు కాబట్టి బియ్యంతో పోలిస్తే ఇందులో ఎక్కువ పోషకాలు ఉంటాయి. అంతేకాకుండా, బియ్యం గోధుమలు రెండూ ఒకే పరిమాణంలో ఫోలేట్, ఐరన్ కలిగి ఉంటాయి.అన్నం, రోటీ రెండూ వాటి స్వంత ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. బియ్యం పప్పు కలిసి అందులో అన్ని అమైనో ఆమ్లాలు ఉంటాయి. జొన్న, బార్లీ, వేలు లేదా ముత్యాల మిల్లెట్‌తో చేసిన రోటీ వల్ల కాల్షియం, ఫాస్పరస్, జింక్ వంటి పోషకాలు మీకు అందుతాయి. రెండూ మంచి ఎంపికలే కావడంతో.. ఒక్కరోజు అన్నం మరోరోజు రోటి తింటే బాగుంటుంది. అయితే బరువు తగ్గాలనుకునే వారు మాత్రం వారు తీసుకునే పోర్షన్ సైజ్‌ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాత్రి 8 గంటలలోపు డిన్నర్ చేసేలా చూసుకోవాలి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332